**24 గంటల్లో 357 కొత్త కేసులు**



2లో..

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

**అమ్మకాలే ప్రధానమా..?**



2లో..

వరంగల్ శుక్రవారం 27-08-2021 సంపుటి : 17 సంచిక : 123 పేజీలు : 10 రూ|| 5.00


# హుజురాబాద్ తెరాస గడ్డ

## గెల్లు శ్రీను గెలుపు ఖాయం

- బీజేపీ అమ్మకానికి.. టీఆర్ఎస్ నమ్మకానికి మరో రూపం
- ఈటలకు తాయిలాలు నమ్మకమైతే ... తెరాసకు అభివృద్ధి నమ్మకం
- ప్రజలు బాగుపడలా.. ఈటెల బాగుపడలా ఆలోచించండి
- గెల్లు గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం
- ఢిల్లీ బీజేపీ వాళ్ళు వచ్చినా ఏం చేయలేరు
- హుజురాబాద్‌కు వెయ్యి కోట్లు తెచ్చి ఓట్లు అడగండి
- పోటీ టీఆర్ఎస్, బీజేపీకి మధ్య జరుతోంది
- కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాదు
- టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, సమన్వయ సమితి కమిటీ, బూత్ కమిటీ ఇంఛార్జిల సమావేశంలో మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్( వీణవంక),నేటిధాత్రి:** హుజురాబాద్ తెరాస అడ్డాగా , గడ్డగా ప్రజలు రెండు దశాబ్దాలుగా ఆశీర్వదిస్తూనే ఉన్నారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం వీణవంక మండలం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్‌లో టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, సమన్వయ సమితి కమిటీ, బూత్ కమిటీ ఇంఛార్జిల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ మీ సహకారంతో గెల్లు శ్రీనును.. గెలుపు శ్రీనుగా సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇద్దామని అన్నారు. వీణవంకలో 2-3 రోజుల్లో 24/7 పనిచేసేలా ఆస్పత్రి, పోస్ట్ మార్టం కేంద్రం మంజూరుకు కృషి చేస్తానని పెర్కోన్నారు. బీజేపీ నేతలు జితేందర్ రెడ్డి, వివేక్, సంజయ్ ఇక్కడి వాళ్లా? అసహనంతో ఈటెల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో అచ్చేదిన్ కాదు.. సచ్చేదిన్ వచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం తప్ప కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ఈ సంధర్భంగా ప్రశ్నించారు. చావు నోట్లో తలపెట్టి

2లో..

# అసెంబ్లీని ఎప్పుడేనా రద్దు చేయోచ్చు

- మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన ప్రవీణ్
- కళాశాల విద్యార్థులకు ఇదే నేర్పుతున్నారా..?
- బీఎస్పీ సమావేశాలకు కేసిఆర్ సర్కార్ కరెంట్ కట్ చేస్తుందని ఆరోపణ
- భాజపా, తెరాసలు ఒకటేనన్న ప్రవీణ్‌కుమార్



2లో..

కరీంనగర్,నేటిధాత్రి : ముఖ్యమంత్రి కేసిఆర్ శాసనసభను రేపే రద్దు చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బీఎస్పీ రాష్ట్ర సమన్వయకర్త ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. తాను నిర్వహించే సభలకు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం కేసీఆర్



**హన్మకొండ ,నేటిధాత్రి:** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ కుమారుడు ప్రతీక్, హర్షిణి వివాహం గురువారం జరిగింది. హన్మకొండ భీమారం ఎస్వీఎస్ కన్వెన్షన్ లో జరిగిన ఈ వివాహానికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, సాంస్కృతిక సారథి ఛైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళితుడే ముఖ్యమంత్రి

**యాదాద్రి, నేటిధాత్రి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళితుడు, బలహీన వర్గాలకు చెందిన వాళ్లే ముఖ్యమంత్రి అవుతారని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో జరిగిన దళిత, గిరిజన దండోరా దీక్షలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసాలమర్రికి సీఎం కేసీఆర్ ఎప్పుడు వచ్చినా అడ్డుకుంటామన్నారు. దళిత బంధుతో ముఖ్యమంత్రి కేసీఆర్ బొంద తవ్వుకున్నాడని, ఆ బొందను తామే పూడుస్తామన్నారు. సీఎంఓలోకి రాహుల్ బొజ్జకు చోటు ఇవ్వగానే దళితలందరికి ఇచ్చినట్టా అని ఆయన ప్రశ్నించారు. ఇంటికి కిలో బంగారం ఇచ్చినా ఎవరూ ఓటు వేయరన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఇంటికి పది లక్షలు ఇస్తే తాను ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన సవాల్ విసిరారు. "నీ కూతురు కవితకు టికెట్ ఇవ్వు, నేను గెలిపిస్తా" అని ఆయన సీఎం కేసీఆర్‌కు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలేకనే కోకాపేట భూములు అమ్మిన బ్రోకర్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దళిత బంధుతో పాటు గిరిజన బంధు కూడా ఇవ్వాలని ఎంపీ కోమటిరెడ్డి డిమాండ్ చేశారు.



- భువనగిరిలో ఇంటికి పది లక్షలిస్తే పదవికి రాజీనామా
- ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# 19 మంది డీఎస్పీలు బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ మహేందర్‌రెడ్డి



హైదరాబాద్ , నేటిధాత్రి: రాష్ట్రంలో 19 మంది డీఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ మహేందర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పోస్టింగ్ కోసం వెయింగ్‌లో ఉన్న జీ హనుమంత రావును కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ చేశారు. ఇప్పటి వరకు అక్కడ ట్రాఫిక్ ఏసీపీగా ఉన్న ఏ చంద్రశేఖర్‌ను కూకట్‌పల్లి ఏసీపీగా నియమిం చారు. కూకట్‌పల్లి ఏసీపీగా ఉన్న బీ సురేందర్ రావును సైబరాబాద్ ఏసీపీ, ఎస్బీగా బదిలీ చేశారు. ఇబ్రహిం పట్నం ఏసీపీగా ఉన్నవై యాదగిరి రెడ్డిని రాచకొండ సీపీ ఆఫీస్‌లో, జగిత్యాల ఎస్డీపీఓగా ఉన్న పీ వెంకటరణ,

2లో..

# కాంగ్రెస్ నేతలపై నాన్‌బేయిలబుల్ వారెంట్ జారీ

**హైదరాబాద్ , నేటిధాత్రి:** తెలంగాణకు చెందిన ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నేతలపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. కాంగ్రెస్ నేతలు పి.బలరాం నాయక్, పొదెం వీరయ్య, దొంతి మాధవరెడ్డిపై ప్రజాప్రతినిధుల కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. హన్మకొండలో అనుమతి లేకుండా ప్రదర్శన నిర్వహించారని 2018లో వీరిపై కేసు నమోదైంది. కోర్టు ఆదేశించినప్పటికీ విచారణకు హాజరు కానందున ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ముగ్గురు నేతలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని పోలీస్ శాఖను ఆదేశించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ కాగానే బలరాం నాయక్ కోర్టుకు హాజరయ్యారు. దీంతో బలరాం నాయక్‌పై జారీ చేసిన వారెంట్‌ను



- విచారణకు హాజరు కాకపోవడమే కారణం
- 2018లో అనేమతి లేకుండా ప్రదర్శన నిర్వహించారని నమోదైన కేసు

2లో..

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా

- జిల్లా ప్రజాసంబంధాల అధికారి మహమ్మద్ అబ్దుల్ గౌస్
- అట్టహాసంగా నేటిధాత్రి దినపత్రిక జనగామ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం





**జనగామ,నేటిధాత్రి:** మీడియా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తుందని జిల్లా ప్రజా సంబంధాల అధికారి మహమ్మద్ అబ్దుల్ గౌస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నేటిధాత్రి దినపత్రిక, టీవీ ఛానెల్ కార్యాలయం నేటిధాత్రి గ్రూప్ ల చైర్మన్ కట్టా రాఘవేంద్రరావు రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభభించగా డిపిఆర్వో పాల్గొని మాట్లాడారు. పత్రికా, సమాచార, ప్రసార, ప్రచార మాధ్యమాలు జవాబుధారి తనంతో ఉంటూ ప్రజలలో అవగాహనతో కూడిన చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని ఒక వైపు ప్రభుత్వాలకు మరో వైపు ప్రజలకు వారధిగా పనిచేయాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో నేటిధాత్రి దినపత్రిక తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ బిర్రు కుమారస్వామి, నేటిధాత్రి జనగామ జిల్లా ఇంచార్జీ గూడూరు లెనిన్, బీజేపీ రాష్ట్ర నాయకులు జనగామ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, టీఆర్ఎస్ జనగామ పట్టణ అధ్యక్షులు బండ యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు సీస శ్రీధర్ గౌడ్, వివిధ దినపత్రిక జిల్లా ప్రతినిధులు జాన్ జంజాల, నీలా నరేష్ బాబు, పెద్దూరి సోమశేఖర్, మంగ శంకర్ , హుసేన్ నాయక్, రమేష్, నెల్లుట్ల శ్రీనివాస్ గౌడ్, వివేక్, దిలిప్,బీజేపీ యూత్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, సోమ వెంకన్న,మధు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో బూతు పురాణం

- మల్ల యుద్ధ యోధులుగా మారుతున్న మంత్రులు
- అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం
- మంత్రుల మాటలతో మహిళా ఉద్యోగులకు తప్పని అవమానాలు
- తిట్ల పురాణంతో నీతిమాలిన రాజకీయాలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి నేటిధాత్రి:** తిట్ల పురాణంతో రోజురోజుకు తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు దిగజారిపోతున్నాయి. నాటి కాలంలో మల్లయుద్ధం యోధులుగా కొందరు మంత్రులు,నాయకులు తొడలు కొట్టుకుంటూ సవాల్ విసురుకుంటున్నారు. అదే తరహాలో తొడలు కొట్టుకుంటూ మంత్రి పదవిలో ఉన్న మల్లారెడ్డి సవాల్ విసురుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకప్పుడు అధికార పక్షానికి దీటుగా ప్రతిపక్షం ఉంటేనే పరిపాలన సవ్యం గా కొనసాగుతుందని భావించే రోజుల నుండి నేడు రాజకీయ స్వలా భం కోసం అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా చేయడమే కాక స్వార్ధపూరిత రాజ కీయాలతో పరిపా లన కొనసా గిస్తున్నారని ప్రజలు చీదరిం చుకుంటు న్నారు. భూకబ్జాలు, సెటిల్మెంట్ల రాజ కీయాలు, రియల్ ఎస్టేట్ దంతాల తో పరి పాలన కొనసాగిస్తున్నా రని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. రోజుకు ఏదో ఒక చోట అధికార పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉ

2లో..

# జంట పేలుళ్లు

13 మంది మృతి



**డెస్క్,నేటిధాత్రి:** అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబుల్ వరుస పేలుళ్లతో దద్దరిల్లింది. హమీద్ కర్జాయ్ అం తర్జాతీయ విమానాశ్రయం వెలుపల రెండు చోట్ల జంట పేలు ళ్లు సంభవించాయి. అఫ్ఘాన్ నుంచి పలు దేశాలు తమ దేశ పౌరులను తరలిస్తున్న వేళ గురువారం సాయంత్రం ఈ దుర్ఘటనలో 13మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో చిన్నారులు

2లో..




# హుజూరాబాద్ తెరాస గడ్డ

మొదటిపేజి తరువాయి

ఢిల్లీని కదిలించి తెలంగాణ తెచ్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. సమైక్య పాలనలో 24 గంటల కరెంటు ఇస్తామంటే కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఇవాళ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని గుర్తు చేశారు. తెరాస పాలనలో కాళేశ్వరం పూర్తవుతదా అన్నారు.. రైతులు వద్దనే రీతిలో నీళ్లు వస్తున్నాయని నీటి తీరువా రద్దు చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన అన్నారు. రైతులకు ఏ కష్టం లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తుంటే బీజేపీ ప్రభుత్వం వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు పెడతామంటోందని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతు బంధు ఇస్తుంటే.. కేంద్రం ధరలు పెంచుతూ రైతుల నడ్డి విరుస్తోందని అన్నారు. ప్రజలందరి సహకారంతో గెల్లు శ్రీనును.. గెలుపు శ్రీనుగా సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. అసహనంతో ఈటల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఈటెల తన బాధను ప్రపంచ బాధగా చిత్రీకరిస్తున్నాడు అని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వంలో అచ్చేదిన్ కాదు.. సచ్చేదిన్ వచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం తప్ప కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఏం చేసింది అని ప్రశ్నించారు. బీజేపీ అమ్మ కానికి కేరాఫ్ అడ్రస్‌గా మారితే.. టీఆర్ఎస్ నమ్మకానికి మరో రూపంగా నిలిచిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రజల కష్టం తన కష్టంగా భావించే గొప్ప నేత సీఎం కేసీఆర్ అని చెప్పారు. సీఎం కేసీఆర్ రైతు బంధు ఇస్తుంటే.. కేంద్రం ధరలు పెంచుతూ రైతుల నడ్డి విరుస్తోంది. ఈటలకు రైతుల పట్ల ప్రేమ ఉంటే యాసంగిలో ఎన్ని వడ్లు పండినా కొంటామని ఒప్పించాలి అని మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆనాడు ప్రజల కోసం కేసీఆర్ రాజీనామా చేశాడు.. ఈటల రాజేందర్ ఎందుకు రాజీనామా చేశాడో చెప్పాలి? ప్రజలు బాగుపడలా.. ఈటల బాగుపడలా ఆలోచించండి అని సూచించారు. ఏడేళ్లు మంత్రిగా ఉండి చేయని అభివృద్ధి. . ఈటల ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండి చేస్తాడా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాదు. పోటీ టీఆర్ఎస్, బీజేపీకి మధ్య జరుతోంది.. ఎవరు గెలిస్తే లాభం జరుగుతుందో ఆలోచించాలి అని సూచించారు. రాబోయే ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ దక్కకుండా చేయాలన్నారు. హుజూరాబాద్‌కు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. వీణవంక మండలంలోని ఏ గ్రామానికి కూడా బండి సంజయ్ రూ. 10 లక్షలు ఖర్చు చేయలేదు. దత్తత తీసుకున్న రామకృష్ణాపూర్‌కు బండి రూపాయి పని కూడా చేయలేదు అని మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ విజయ, పాడి కౌశిక్ రెడ్డి, టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంత్రి హరీశ్‌రావు సమక్షంలో వైస్ ఎంపీపీ లత సహా పలువురు కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# కాంగ్రెస్ నేతలపై నాన్‌బేయిలబుల్ వారెంట్ జారీ

మొదటిపేజి తరువాయి



కోర్టు ఉపసంహరించుకుంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌కు ప్రజా ప్రతినిధుల కోర్టు సమన్లు జారీ చేసింది. సెప్టెంబరు 3న విచారణకు హాజరు కావాలని అక్బరుద్దీన్‌ను ఆదేశించింది. నిర్మల్‌లో నిర్వహించిన సభలో రెచ్చగొట్టే విధంగా ప్రసంగం చేశారని అక్బర్‌పై కేసు నమోదు చేశారు. ఈ కేసు ప్రజా ప్రతినిధుల కోర్టుకు బదిలీ అయిన నేపథ్యంలో విచారణకు హాజరుకావాలని న్యాయస్థానం సమన్లు జారీ చేసింది. బూర్గంపహాడ్‌లో ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన కేసును ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టివేసింది. అలాగే ఖమ్మం జిల్లా అశ్వరావుపేటలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుపై దాఖలైన కేసునూ కోర్టు కొట్టివేసింది. వేర్వేరు కేసుల్లో ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, జాఫర్ హుస్సేన్ విచారణకు హాజరయ్యారు.

# 24 గంటల్లో 357 కొత్త కేసులు

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 81,193 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 357 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసులు 6,56,455కు చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో ఒక్కరు ప్రాణాలు కోల్పోవడంతో ఇప్పటివరకు రాష్ట్రంలో మృతిచెందిన వారి సంఖ్య 3,865కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 405 మంది కోలుకోవడం ద్వారా రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 6,46,344కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 6,246 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

# అసెంబ్లీని ఎప్పుడేనా రద్దు చేయొచ్చు

మొదటిపేజి తరువాయి

కేసీఆర్ సర్కార్ కరెంట్ కట్ చేస్తోందని.. తాను అధికారంలోకి వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌కి కరెంట్ చేస్తానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ట్రాక్టర్లకు ఓనర్లు కాదు.. కంపెనీలకు ఓనర్లను చెయ్యాలని కేసీఆర్ సర్కార్‌కు ప్రవీణ్ హితవు పలికారు.

## ఇదేనా మీరు నేర్పించేది..!?

తెలంగాణ మంత్రి మల్లారెడ్డి.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తొడలు కొట్టుకుని సవాల్ చేసుకునే స్థాయికి వెళ్లింది. గత 24 గంటల నుంచి టీఆర్ఎస్-కాంగ్రెస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటు మీడియాలో.. అటు సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటూ హాట్ టాపిక్ అవుతున్నారు. మరోవైపు ఇరు పార్టీల కార్యకర్తలు సైతం ఒకరిపై ఒకరు తిట్ల వర్షం కురిపించుకుంటున్నారు. ఈ క్రమంలో మల్లారెడ్డి వ్యవహారంపై బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు'మల్లారెడ్డి.. మంత్రి హెూదాలో ఉండి తొడ గొట్టి మాట్లాడతారా..?. మీ కాలేజీల్లో విద్యార్థులకు నేర్పేది ఇదేనా మల్లారెడ్డి..?. మల్లారెడ్డిని వెంటనే పదవి నుంచి బహిష్కరించాలి. కేసీఆర్ అసెంబ్లీని ఎప్పుడైనా రద్దు చేస్తారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై దర్యాప్తు చేయాలి. బీజేపీ- టీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయి. సీఎంవోలోకి దళిత అధికారి అని ఎందుకు రాస్తున్నారు..?. వాళ్లంతా భారతీయ అధికారులు' అని ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాగా.. ప్రవీణ్ కుమార్ బీఎస్పీ తీర్థం పుచ్చుకునే రోజు నల్గొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ రోజున కరెంట్, ఇంటర్నెట్ కట్ చేయడంతో పాటు.. పోలీసులతో సభకు వచ్చే జనాలను నానా ఇబ్బందులు పెట్టారని ఆ పార్టీ నాయకులు ఆ రోజు నుంచి ఇప్పటికీ ఆరోపిస్తూ వస్తున్నారు. ఇప్పటికే ప్రవీణ్ కుమార్ రెండు మూడు సార్లు 'కరెంట్ కట్' విషయంపై మాట్లాడారు. తాజాగా పై విధంగా బీఎస్పీ నేత వ్యాఖ్యలు చేశారు.మ

# అమ్మకాలే ప్రధానమా..?

మొదటిపేజి తరువాయి

**ఢిల్లీ,నేటిధాత్రి:** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరగడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు కేంద్రం తీరుపై మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆస్తుల విక్రయాల్లో బిజీగా ఉందని విమర్శించిన రాహుల్.. ప్రజలే తామంతట తాముగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రకటించిన నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ ప్లాన్ పట్ల రాహుల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. గత 70 ఏళ్లలో దేశం సృష్టించిన ఆస్తులను భాజపా సర్కార్ అమ్మేస్తోందంటూ ధ్వజమెత్తారు. కీలక రంగాల్లో గుత్తాధిపత్యం, ఉద్యోగాలను నాశనం చేయడమే లక్ష్యంగా ఆ ప్రణాళిక ఉందంటూ విమర్శలు గుప్పించారు. తమ పార్టీ ప్రైవేటీకరణకు వ్యతిరేకం కాదనీ.. హేతుబద్ధతలేని ప్రైవేటీకరణకు మాత్రం తాము వ్యతిరేకమన్నారు. తమ ప్రభుత్వ హయాంలో వ్యూహాత్మక రంగాలను ప్రైవేటీకరించలేదన్నారు. "దేశంలో కరోనా కేసులు పెరుగుతుండటం కలవరపెడుతోంది. మరో విజృంభణ తీవ్రతకు అడ్డుకట్టవేసేలా వ్యాక్సినేషన్‌ను వేగవంతం చేయాలి. ప్రజలు తమంతట తామే జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం విక్రయాల్లో తీరికలేకుండా ఉంది" అని ట్విటర్‌లో విమర్శించారు. మరోవైపు, గత కొంత కాలంగా స్థిరంగా నమోదవుతూ వస్తున్న కొవిడ్ కేసులు తాజాగా ఒక్కసారిగా పెరిగాయి. గడిచిన 24గంటల వ్యవధిలో దేశ వ్యాప్తంగా 46,164 కేసులు, 607 మరణాలు నమోదయ్యాయి. దీంతో దేశంలో ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసులు 3,25,58,530కి చేరగా.. మరణాల సంఖ్య 4,36,365కి పెరిగింది. దేశంలో ప్రస్తుతం 3,33,725 క్రియాశీల కేసులు ఉన్నాయి.

# వద్ద జంట పేలుళ్లు

మొదటిపేజి తరువాయి



కూడా ఉన్నట్టు తెలుస్తోం ది. ఇది ఆత్మాహుతి దాడి అయ్యుండొచ్చని అమెరికా రక్షణ విభాగం భావిస్తోంది. ఈ ఘటనలో అమెరికా, అఫ్ఘాన్ పౌరులు గాయపడ్డారు. ఇది కచ్చితంగా ఆత్మాహుతి దాడేనని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. కాబుల్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద అబే గేటు వద్ద తొలి పేలుడు చోటుచేసుకోగా.. కొద్దిసేపటికే విమానాశ్రయం సమీపంలోని ఓ హెూటల్ వద్ద రెండో పేలుడు సంభవించడంతో ఆ పరిసర ప్రాంతాల్లో భీకర వాతావరణం నెలకొంది. రక్తమోడుతూ ప్రాణాలు రక్షించుకొనేందుకు క్షతగాత్రులు ఆసుపత్రికి పరుగులు పెడుతున్న దృశ్యాలు కనిపించాయి. కాబుల్ విమానాశ్రయం వెలుపల ఆత్మాహుతి దాడులు జరగొచ్చని ముందు నుంచీ అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా అనుమానిస్తూనే ఉన్నాయి. దీనికి సంబంధించి ఉదయమే అమెరికా రక్షణ శాఖ హెచ్చరించింది. హెచ్చరికలు వెలువడిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. పేలుడు ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు పెంటగాన్ అధికారులు సమాచారమిచ్చారు.

# 19 మంది డీఎస్పీలు బదిలీ

మొదటిపేజి తరువాయి



చౌటుప్పల్ ఏసీపీగా ఉన్న పీ సత్తయ్య, గద్వాల డీఎస్పీ ఏ యాదగిరిని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

ఏ అనిల్ కుమార్- కాగజ్‌నగర్ ఎస్డీపీఓ
కే బాల కృష్ణా రెడ్డి- ఇబ్రహింపట్నం ఏసీపీ
మాదాత రమేష్- గజ్వేల్ ఏసీపీ
ఆర్ శ్రీనివాస్- ఆసిఫాబాద్ ఎస్డీపీఓ
రత్నాపురం ప్రకాశ్- జగిత్యాల ఎస్డీపీఓ
ఆర్ సతీశ్ కుమార్- గోషామహల్ ఏసీపీ
ఎన్ ఉదయ్ రెడ్డి- చౌటుప్పల్ ఏసీపీ
సాయి రెడ్డి వెంకట్ రెడ్డి- భువనగిరి ఏసీపీ
వాసాల సత్తయ్య- హుస్నాబాద్ ఏసీపీ
ఎస్సీ రంగస్వామి- గద్వాల్ డీఎస్పీ
కే సైదులు- మెదక్ ఎస్డీపీఓ

# దళితుల పేదరికం పోగొట్టేందుకు కెసిఆర్ సంచలనాత్మక నిర్ణయం

- దళితులకు ఓ వరం దళిత బంధు
- నిన్నటి వరకు డ్రైవర్... నేడు వాహన ఓనర్
- ముఖ్యమంత్రి కెసిఆర్ సంచలన నిర్ణయంతో దళితుల్లో ఆనందం
- దళిత కుటుంబాలకు వాహనాల పంపిణీ - మంత్రి కొప్పుల ఈశ్వర్



**డెస్క్,నేటిధాత్రి:** దళితుల సంక్షేమానికి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహంగా, నిబద్ధతతో పనిచేస్తుందని దీనికి చక్కని ఉదాహరణ దళిత బంధు పథకం అని, నిన్నటి వరకు ఒకరి దగ్గర డ్రైవర్ గా పని చేసిన దళితుడు నేడు అదే వాహనానికి ఓనర్ గా మారడం దళిత బంధు గొప్పతనాన్ని తెలియజేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో దళిత బంధు లబ్ధిదారులకు రాష్ట్ర పౌర సరఫరాలు, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి దళిత బందులో ఎంపికైన లబ్ధిదారులకు నాలుగు యూనిట్లు వాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం దళిత బంధు ను కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఈ నెల 16 న ప్రారంభించి ఇదే నెలలో లబ్ధిదారులకు వాహనాలందించడం అభినందనీయం అని అన్నారు. దళిత బంధు పథకానికి ఇప్పటి వరకు 1500 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. హుజరాబాద్ నియోజకవర్గం లోని 21 వేల దళిత కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని మంత్రి తెలిపారు. ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం వీలు కల్పిస్తుందని అన్నారు. మొదటి విడుతగా దళీత బంధు ప్రారంభోత్సవం లో 15 చెక్కులను సి.ఎం. అందించారని, నాలుగు యూనిట్ల క్రింద నేడు లబ్ధిదారులకు 2 ట్రాక్టర్లు, ఒక ట్రాలీ, ఒక కారు అందజేశామని మంత్రి తెలిపారు. దళిత బంధు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతామన్న నమ్మకం, ధైర్యం దళితుల్లో కనబడిందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు దళిత బంధు పథకం కింద దాసారపు స్వరూప రాజయ్య దంపతులకు ట్రాక్టర్, ఎలుక పల్లి కొమరమ్మ - కనకయ్య దంపతులకు ట్రాక్టర్, జి సుగుణ - మొగలి దంపతులకు ట్రాలీ, రాచపల్లి శంకర్ కు మారుతి కారు ను మంత్రులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై. సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, రవాణా శాఖ ఉప కమీషనర్ ఎం.చంద్ర శేఖర్ గౌడ్, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ సురేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అధికారులను అదేశించిన మున్సిపల్ కమిషనర్ జి.స్వరూప రాణీ

జగిత్యాల,నేటిధాత్రి: పట్టణములోని ఓల్డ్ హై స్కూల్, జూనియర్ కాలేజీలు, గాంధీ నగర్ స్కూల్, న్యూ హై స్కూల్, ఉర్దూ ఘర్, ఖిలా గడ్డ ప్రైమరీ స్కూల్స్ మరియు ప్రభుత్వ స్కూల్స్ లలో పర్యవేక్షించారు. స్కూల్ ఉపాధ్యాయుల వారికి కావలసిన వివరములు తెలుసుకొని వెను వెంటనే పూర్తి చేయుటకు సానిటేషన్ అధికారులను అదేశించినారు. తేది:01.09.2021 వరకు పట్టణములోని అన్ని ప్రభుత్వ స్కూల్స్ , అంగన్ వాడి సెంటర్ల మరియు హాస్టల్స్ లలో అన్ని పరిశుభ్రపరుస్తామని అలాగే స్కూల్స్ పరిసర ప్రాంతములలో నీటి నిలువలు లేకుండా చేయుటకు మరియు మురికి కాలువలు శుభ్రపరచుటకు అధికారులను అదేశించినారు. సోడియం హైపో క్లోరైడ్ ద్రావణం



స్ప్రెయింగ్ చేయుటకు మరియు ఫాగ్గింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఏ.ఈ ఆయుబ్ ఖాన్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, విజయ్ జవాన్లు గోపాల్, శంకర్ మరియు సిబ్బంది ఉన్నారు.

# మంత్రి మల్లారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాల

**పర్వతగిరి,నేటిధాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి గారి ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను వెంబడే విరమించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని, మంత్రి మల్లారెడ్డి దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టి, దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మహేంద్ర కల్లెడ సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు యాకు ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రావు, వి పాపయ్య. సుధాకర్, వెంకన్న, రామ్ చందర్, బొట్ల వీరస్వామి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పంతంగి దేవేందర్ నూనె మణికంఠ కందికట్ల హరీష్ బొట్ల రమేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

శుక్రవారం 27-08-2021

## కేసీఆర్‌కు స్వాగతం పలికిన అధికారులు,నాయకులు



సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్ లో హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి కి ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, చీఫ్ విప్ వినయ భాస్కర్.ఎం పి.కవిత, జెడ్పి చైర్మన్ సుధీర్ బాబు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వాన షామీమ్, కుడా చేర్మెన్ యాదవ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎం .ఎల్ .ఏ .నన్నపనేని నరేందర్, చల్ల ధర్మరెడ్డి, రాజయ్య, శంకర్ నాయక్, అరూరి రమేష్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి .ఆర్ .ఓ .వాసుచంద్ర, తదితరులు స్వాగతం పలికారు.

# బంజర్‌లో గడ్డపార గుద్దుడే

# ఆలస్యం వాలిపోతున్న కలెక్షన్ టీం..!

- అక్రమ కట్టడాలు,పెద్ద మొత్తంలో వసూళ్లు..?
- రెవెన్యూ పంచాయతీ చర్యలకు వెనకడుగు.
- పంచాయతీ చట్టం ఎవరి కోసం,పంచాయితీ చట్టానికి భయపడకుండా నే బహుళ అంతస్తుల నిర్మాణాలు.
- నాలుగు రోజులు గడిచినా నివేదిక సమర్పించుటకు వెనుకడుగు ఎందుకు..?
- ఆ వ్యక్తుల తో మాకు సంబంధం లేదు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. పంచాయతీ సెక్రటరీ
- నివేదిక అందలేదు త్వరలో నోటీసులు జారీ చేస్తాం, తహసిల్దార్.



**మహాదేవపూర్,నేటిధాత్రి:** తరాలు గడిచినా మండల కేంద్రానికి సంబంధించిన పేద ప్రజలు అందరూ సొంతగూటి కల సహకారం కోసం ప్రైవేట్ వ్యక్తుల దగ్గరినుండి భూములు కొనలేని పరిస్థితి లో ఎందరో ప్రజలు కిరాయి ఇండ్లలో నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు ఆలాంటి పేదలకు ప్రభుత్వ ఆ దినం లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని నివాస గృహాలను ఏర్పాటు చేసుకునేందుకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమి అక్రమార్కుల చేతిలో వెళ్లి కోట్ల రూపాయల సంపాదనను తెచ్చిపెడుతుంది. మహాదేవపూర్ మండల కేంద్రంలోని వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న 600 బంజరు భూమి 174 ఎకరాలు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లి కబ్జాకు గురయ్యాయి బంజరు పుణ్యమా అని అక్రమార్కులకు కోట్ల రూపాయలను సంపాదించిపెట్టింది. రహదారికి ఇరువైపులా ప్రభుత్వ భూమిలో మండలానికి సంబంధించిన ఇతర గ్రామాలు పక్క రాష్ట్రం తో పాటు పక్క జిల్లాలకు సంబంధించిన వ్యక్తులు పెద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం వారికి ప్రభుత్వ భూమి ఏ విధంగా వచ్చింది గ్రామానికి సంబంధించిన వారు ఎవరు కూడా ఈ ప్రభుత్వ భూమిలో అర్హత కలిగిన ఆధారాలతో నిర్మాణాలు చేపట్టడం లేదు కానీ ఇతర ప్రాంతాల వారు ఇలా మండల కేంద్రంలో నీ ప్రభుత్వ భూమిలో ఏ హోక్కుతో పెద్ద మొత్తంలో కట్టడాలను నిర్మించ గలుగుతున్నారు వారి వెనుక ఎవరి హస్తం ఉంది పెద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని విషయాలు బహిర్గతం అయినప్పటికీ గ్రామానికి సంబంధించిన పంచాయితీ అధికారులు అక్రమ కట్టడాలపై నిశ్శబ్దం వహించడం ప్రభుత్వ అ భూమి అయినప్పటికీ పెద్ద ఎత్తున కట్టడాలు చేస్తున్నప్పటికీ రెవెన్యూ శాఖ ఇప్పటివరకు వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు అందుకే నిశ్శబ్దం వహిస్తున్నట్లు మండల కేంద్రం అంతా చర్చించడం జరుగుతుంది.

**బంజర్ లో గడ్డపార గుద్దుడే ఆలస్యం వాలిపోతున్న కలెక్షన్ టీం.:**

మండల కేంద్రంలోని 600 బంజరు ప్రభుత్వ భూమి లో పెద్ద మొత్తంలో ఆక్రమణకు గురై బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయంలో రోజుకొక కొత్త విషయం వెలుగులోకి రావడం మండల ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇప్పటికే 600 బంజర్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి దగ్గర నుండి ఒక పిల్లర్ కు పదివేల రూపాయలను తీసుకొని అక్రమ నిర్మాణం వైపు చూసి చూడనట్టుగా



వ్యవహరించడం జరుగుతుందని వార్తలు రావడం జరిగింది దానికి సంబంధించిన అధికారి అక్రమ కట్టడాలను కూల్చివేశారు అనే భయంతో కావాలని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తెలుపడం జరిగింది. మండల కేంద్రంలో ఇదే ఒక హాట్ టాపిక్ గా చర్చల్లో ఉన్న క్రమంలో మరో కొత్త విషయం కోడై చూస్తున్నడంతో మండల ప్రజలంతా మరింత ఆశ్చర్యానికి గురికాక తప్పలేదు. ఎందుకంటే సమాజంలో లేదా ఒక శాఖలో ప్రజలకు అందుబాటులో ఉండి అత్యవసర సమయంలో వాడికి సేవ చేసే లేదా ఆపదల నుండి కాపాడే ఒక టీం ను చూడడం జరిగింది కానీ మండల కేంద్రంలో 600 ప్రభుత్వ బంజరు భూమిలో అక్రమ నిర్మాణాలను ఏర్పాటు చేసే క్రమంలో మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి వారి నుండి వసూలు చేసేందుకు ఒక కలెక్షన్ టీం ఉందట వారు బంజరు భూమిలో గడ్డపార బుద్దుడే ఆలస్యం అంతే ఆ గడ్డపార శబ్దం ఆ టీం వద్దకు వెళ్ళి పోతుందట వెంటనే టీమ్ సభ్యులందరూ అక్రమ నిర్మాణం చేపడుతున్న ప్రదేశానికి వచ్చి బీర సారాలు కుదుర్చుకుని వెళ్లి పోవడం జరుగుతుందట ఒకవేళ కలెక్షన్ టీమ్ నిబంధనలకు ఉల్లంఘిస్తే అంతే అధికారుల వద్దకు సమాచారం చేరి ఆ యొక్క కట్టడాన్ని ఆపివేయడం జరుగుతుందట. అసలు ఈ టీం ఎవరు ఈ టీం ఏశాఖకు చెందింది గ్రామపంచాయతీ లేదా రెవెన్యూ శాఖకు చెందిందా ఎవరికీ తెలియడం లేదు ఈ కలెక్షన్ టీమ్ గురించి కేవలం అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి మాత్రమే తెలుసుఅట. ఇలా అక్రమ నిర్మాణాలను కలెక్షన్ టీమ్ పాత్ర పెద్ద ఎత్తున పోషిస్తూ ప్రభుత్వ భూమిలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాల దగ్గరినుండి ఇప్పటి వరకు పెద్ద మొత్తంలో నే వసూలు చేసినట్లు బంజరు లో చర్చలు నడుస్తున్నాయి. అక్రమ కట్టడాలపై లక్షల రూపాయలను వసూలు చేస్తున్న వ్యక్తులను జిల్లా అధికారులు దర్యాప్తు చేయించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండల కేంద్ర ప్రజలు జిల్లా పంచాయతీ అధికారి మరియు జిల్లా కలెక్టర్ తో కోరుతున్నారు.

**రెవెన్యూ పంచాయతీ చర్యలకు వెనకడుగు.**

**పంచాయతీ చట్టం ఎవరి కోసం,పంచాయితీ చట్టానికి భయపడకుండా నే బహుళ అంతస్తుల నిర్మాణాలు:**

మండల కేంద్రంలోని 600 బంజరు భూమిలో 174 ఎకరాల ప్రభుత్వ భూమి పెద్ద ఎత్తున ఆక్రమణకు గురై లక్షల రూపాయలు అక్రమార్కులు నిగ్రహించుకొని కోట్ల రూపాయలను సొమ్ము చేసుకున్న అక్రమార్కులు విక్రయించిన ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా పట్టపగలు భారీ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ పంచాయతీ చట్టం ప్రకారం ప్రభుత్వ భూమిని డి టి సి ఎస్ ద్వారా లేఅవుట్లు గా మార్చి అనంతరం ఈ పంచాయతీ లో నమోదు చేసి తిరిగి పంచాయతీ చట్టం నుండి అనుమతి పత్రం పొందిన తర్వాత నిర్మాణ పనులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది కానీ 600 బంజరు భూమిలో 300కు పైగా కట్టిన అక్రమ కట్టడాలు ఏ ఒక్క కట్టడానికి పంచాయితీ చట్టంలో నమోదు పరచకుండా ని బహుళ అంతస్తుల భవనాలను పెద్ద ఎత్తున నిర్మించడం జరుగుతుంది పెద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడకపోవడం రేణుక కారణమేమిటని



అసలు పంచాయతీ అనుమతి లేకుండా భవనాలు ఎలా నిర్మిస్తున్నారని ప్రజలకు ఇప్పటివరకు అర్థం కావడం లేదు మరోవైపు 600 బంజరు భూమి 174 సర్వే నెంబర్ కలిగిన మండల కేంద్రంలో ప్రధాన రహదారి వైపు ఉన్న ప్రభుత్వ పథకాలను కార్యాలయాలు ఏర్పాటు చేసుకొనుటకు వెసులుబాటు కలిగి ఉన్న మండల కేంద్రంలో డిమాండ్ కలిగి ఉన్న భూమిని రెవెన్యూ శాఖ పెద్ద మొత్తంలో ఆక్రమణకు గురై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు భూమిపై కన్నెత్తి చూడకపోవడం ఇలా పంచాయతీ మరియు రెవెన్యూ శాఖ ప్రభుత్వ భూమి ఆక్రమణ నిర్మాణాలకు గుడి అవుతున్నప్పటికీ వాటిపై దృష్టి సాధించకపోవడం లేదా ఆక్రమణ అక్రమకట్టడాల కు రెవెన్యూ శాఖ మరియు గ్రామపంచాయతీ అక్రమ కట్టడాలు నిర్వహిస్తున్నా వ్యక్తులతో కుమ్మక్కై వ్యవహారం నడుపుతుంది గా ఉన్నట్టు ఉందని మండల కేంద్ర ప్రజలు చెప్పుకుంటున్నారు. రెవెన్యూ మరియు పంచాయతీ మా వైపే ఉందని మాకు పంచాయతీ చట్టం తో పని ఏమిటి అన్నట్టుగా చట్టానికి విరుద్ధంగా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టడం దీనికి ఒక నిదర్శనమని చెప్పడంలో సందేహించాల్సిన అవసరం లేదు.

**నాలుగు రోజులు గడిచినా నివేదిక సమర్పించుట కు వెనుకడుగు ఎందుకు..?**

మండల కేంద్రంలోని 600 బంజరు భూమిలో ఆక్రమణకు గురి అక్రమ కట్టడాలపై స్థానిక తాసిల్దార్ కిందిస్థాయి అధికారులకు నివేదిక సమర్పించాలని గత నాలుగు రోజుల క్రితం ఆదేశాలు ఇవ్వడం జరిగింది కానీ రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులు మాత్రం 600 బంజరు భూమిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి అలాగే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు ప్రదేశాలకు ఇప్పటివరకు వెళ్లకుండా పై అధికారి ఆదేశాలను పాటించకుండా నాలుగు రోజుల సమయం పూర్తయినప్పటికీ నివేదిక సమర్పించక పోవడం వెనుక కారణం ఏమిటో రెవెన్యూ సిబ్బంది అసలు ఇప్పటి వరకు మోకా పై వెళ్లి పరిశీలించారు ఒకవేళ మోకా పై వెళితే ఇప్పటివరకు అధికారికి నివేదికను ఎందుకు సమర్పించలేదు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వ్యక్తులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కయ్యారా ఇలా ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి జిల్లా స్థాయి అధికారులు మహాదేవపూర్ మండల రెవెన్యూ అధికారుల తీరుపై చర్యలు తీసుకొని 600 బంజరు భూమిలో ఆక్రమణకు గురి చేసి అక్రమా కట్టడాలు నిర్మిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చివేసి లా ఆదేశాలు జారీ చేయాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

**ఆ వ్యక్తుల తో మాకు సంబంధం లేదు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. పంచాయతీ సెక్రటరీ**

600 బంజరు భూమిలో అక్రమ కట్టడాలను సహకరించుట కొరకు నిర్మిస్తున్న వారి దగ్గర నుండి కొందరు వ్యక్తులు కలెక్షన్ టీం గా ఏర్పడి డబ్బులను వసూలు చేస్తున్నారని వస్తున్న సమాచారంపై నేటిదాత్రి పంచాయతీ సెక్రటరీ రవీందర్ వివరణ కోరగా ఆ వ్యక్తులు ఎవరో మాకు సంబంధం లేదని అని అలా ఎవరైనా చట్టరీత్యా కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా అలా రూపాలను ఆశిస్తే తమకు సమాచారం ఇవ్వాలని రవీందర్ కోరారు. సిక్స్ హండ్రెడ్ బంజర్ లో అక్రమ కట్టడాలను ఆపి వేయడం జరిగింది అని గురువారం రోజున కొందరికి నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని పంచాయతీ ఆధ్వర్యంలో కట్టడాలను గుర్తించే క్రమంలో ఉన్నామని అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోక తప్పదని సెక్రటరీ రవీందర్ తెలిపారు.

**నివేదిక రాగానే నోటీసులు జారీ చేస్తాం,తహసిల్దార్ శ్రీనివాస్.**

600 బంజరు ప్రభుత్వ భూమిలో ఇప్పటివరకు ఆక్రమణకు గురి చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనుటకు 174 ఎకరాలలో ఎంత మొత్తంలో ఆక్రమణకు గురైన వివరాలు అలాగే అక్రమ కట్టడాలు నిర్మించే వారి వివరాలను నివేదిక రూపంలో అందించాలని ఆర్ ఐ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని నివేదిక అందిన వెంటనే నోటీసులు జారీ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

## ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** రాష్ట్రంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుంటి, వీర ప్రకాష్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకు దళిత బందు అందించాలని కోరుతూ తెలంగాణ మాల మహానాడు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా గుంటి, వీర ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో దళితులకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేశారని అన్నారు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే దళితుడిని మొదటి ముఖ్యమంత్రిని చేస్తానని, రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రతి దళిత పేద కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తానని ,ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తానని, పేద దళిత కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇస్తానని ఎన్నో వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి మాట నిలుపుకోకుండా దళితులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రస్తుతం దళిత బందు పేరుతో మరోసారి మోసం చేయాలని చూస్తే దళితుల దెబ్బను రుచి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందించి దళితుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ, నర్సంపేట మండల అధ్యక్షులు గద్ద ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోల, శ్రీధర్, పట్టణ అధ్యక్షులు గునిగంటి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల తనిఖీ చేసిన ఎంపిఓ



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని తీర్మాలపూర్ గోపాలపూర్ చిట్యాల మోడల్ పాఠశాలల ను గురువారం ఎంపీవో మరియు అధికారులు తనిఖీ చేశారు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్1 తేదీ నుండి పాఠశాలలు ప్రారంభి స్తున్నాయి కనుక పాఠశాలలో శానిటేషన్ మరియు పరిశుభ్రత పనులు మంచి నీటి వసతి టాయిలెట్స్ తదితర పనులుతనిఖీ చేశారుపిల్లలకు ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులుతగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఎంపీవో పాఠశాల సిబ్బంది కి చెప్పారు

## నిత్య అవసర సరుకులు పంపిణీ ట్రాఫిక్ పోలీసులు



**వరంగల్, నేటిధాత్రి:** ఎన్ పి ఆర్ నగర్ లో చెట్లను పెంచి కాలుష్యం తొలగించు అను కార్యక్రమాన్ని వరంగల్ ట్రాఫిక్ పోలీసులు మట్టెవాడ ట్రాఫిక్ సీఐ వద్దే నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్ల రామారావు ప్రారంభించారు ఇందులో సుమారు నలభై చెట్లు నాటారు, అనంతరం నిరుపేద కుటుంబాలకు చెందిన పక్షవాత జబ్బుకు గురైన బానోతు బద్రు నాయక్ కు, కళ్ళను కోల్పోయిన కొండబోయిన మహేశ్వరి కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ కావటి కవితరాజు యాదవ్ ఎన్ పి ఆర్ కాలనీ యూత్ అధ్యక్షులు తరిగొప్పుల శంకర్ కొలిపాక శ్రీనివాస్, భూక్య వినోద్, దేవులపల్లి రాంబాబు సాంబయ్య ధనలక్ష్మి ఎరుకుల భవ్య కుమార్ తోకల బుచ్చిరెడ్డి, ఎస్ కే పాషా, పిట్టల నీలమ్మ, హర్షం సరిత, సఫియా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ వద్దే నరేష్ ప్రాణవాయువును అందించే చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారూ.

## మంత్రి మల్లారెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అధ్యక్షులు**



**హనుమకొండ జిల్లా,నేటిధాత్రి:** వంగపాడులో నాయకులు అరికిల్ల సుమన్ ఆధ్వర్యంలో వీధి రౌడీ లాగా ప్రవర్తించిన మంత్రి మల్లారెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. చింతలపల్లి దీక్షలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ పేరుమార్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డాక్టర్ బాబాసాహెబ్ బహుజన భవనంగా మారుస్తామని మరియు దళిత గిరిజన బహుజన బిడ్డలను ఐపీఎస్లు గా ఐఏఎస్ లుగ గొప్ప పారిశ్రామిక వేత్తలుగా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి గురించి మాట్లాడారు . దళిత గిరిజన బహుజన బిడ్డలకు సేవ చేయకపోగా ప్రగతి భవన్ పేరు మారుస్తా అన్నందుకు మరియు వారి అవినీతి బయట పెట్టి నందుకు , మంత్రి మల్లారెడ్డి వీధి రౌడీ లాగా తొడగొట్టి, జబ్బలు చరిచి , అసభ్య పదజాలం వాడారు . డాక్టర్ బాబాసాహెబ్ కల్పించిన రాజ్యాంగ పదవి మంత్రి పదవి . మంత్రి అని మరచి రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్లకు సేవ చేయాల్సిన మంత్రే ఇలాగ ప్రవర్తిస్తే , రాష్ట్రంలో ఉన్న మిగితా కార్యకర్తలు నాయకులకు ఏమి నేర్పిస్తున్నట్టు, రౌడీ లాగా మారమని సూచిస్తున్నారా, ఈ విధంగా ప్రవర్తించిన మల్లారెడ్డి ని వెంటనే బర్తరఫ్ చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి , గవర్నర్, చీఫ్ జస్టిస్, హ్యూమన్ రైట్స్ కమిషన్ వెంటనే చర్యలు తీసుకొని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. పేద బడుగు బలహీన వర్గాలకు సేవచేసే కాంగ్రెస్ పార్టీని గానీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారిని గాని విమర్శిస్తే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ధబ్బేట రమేష్, పొలాడి రామ్ రెడ్డి, అక్బర్ పాషా, దోమ కిరణ్, నర్మెట్ట అనిల్ , దోమ కళ్యాణ్ , సన్నీ , పొన్నాల విద్య, ప్రేమ రాణి, శాంత , జయ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ



27-08-2021 శుక్రవారం

# నేడు స్త్రీమూర్తిని అమ్మవారిగా భావించి పూజ

**వరంగల్ ,నేటిధాత్రి:** నగరం భద్రకాళి రోడ్‌లో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పీఠములో, శ్రావణ శుక్రవారమును పురస్కరించుకొని ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు , సాక్షాత్తు అమ్మవారి సన్నిధిలో , ప్రతి స్త్రీమూర్తిని - అమ్మవారిగా భావించి , పూజించే సువాసిని పూజ నిర్వహించడం జరుగుతుందని, పీఠ నిర్వాహకులు, శ్రీవిద్యోపాసకులు ఆచార్య పవన్ కుమార్ శర్మ తెలియజేశారు."యత్ర నార్యంతు పూజ్యంతే తత్ర రమంతే దేవతాః"ఎక్కడ స్త్రీమూర్తులు గౌరవింప బడతారో, పూజింపబడతారో అక్కడ దేవతలు విహరిస్తారు అని వేద వచనం. అలాగే "సుహాసిన్యర్చన ప్రీతా" అని లలితా సహస్రనామంలో అమ్మవారి ప్రశస్తి. అనగా స్త్రీలను గౌరవించడం చేత ,పూజించడం చేత అనుగ్రహించే తల్లి . వైదిక శ్రీవిద్య సంప్రదాయములో నిర్వహించబడు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పీఠంలో , శ్రీవిద్యా పూర్ణ దీక్షితులు ఆచార్య పవన్ కుమార్ శర్మ ఆధ్వర్య ంలో ఈ కార్యక్రమం నిర్వహిం చబడుతుంది అని, ఈ కార్యక్ర మంలో అందరూ పాల్గొనడం ద్వా రా నేటి మరియు రాబోవు తరాలకు , స్త్రీలను చూసే విధానాన్ని ,మరియు వారిని గౌరవించడాన్ని నేర్పించిన వారమౌతమని, తద్వారా సమాజంలో స్త్రీలకు గౌరవాన్ని, రక్షణ కల్పించడం తేలికగా పిల్లలకు నేర్పడం జరుగుతుందని ,ఆచార్య పవన్ కుమార్ శర్మ తెలియజేశారు.



# మల్లయుద్ధ యోధులుగా మారుతున్న మంత్రులు

మొదటిపేజి తరువాయి

ంది. బుధవారం మంత్రి మల్లారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు పట్ల వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నేతలు మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.

### మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి మాటలు నిరసిస్తూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాలు,మండల కేంద్రాలలో ప్రధాన కూడళ్ల వద్ద కాంగ్రెస్ నేతలు దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. మంత్రి హోదాలో ఉండి తొడగొట్టడం ఏంటని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ డబ్బులకు ఆశపడి అవగాహన లేని వారిని ఎమ్మెల్యేలను చేయడమే కాక మంత్రి పదవులు కట్టబెట్టడం సిగ్గుచేటని విమర్శిస్తున్నారు.

### మహిళా ఉద్యోగులు తప్పని అవమానాలు...

తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు తొడ కొట్టడమే కాదు మహిళా ఉద్యోగస్తులను కూడా అవమాన పరుస్తున్నారని కాంగ్రెస్ నేతలతోపాటు మేధావులు విమర్శిస్తున్నారు. చదువుతూనే సంస్కారం వస్తుందని,నాడు విద్య లేనివాడు వింత పశువు అన్న సామెతలా నేడు తెలంగాణ రాష్ట్రంలో అదే కొనసాగుతుందని ప్రజలు పరిపాలన విధానం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్లు సైతం చేతులు కట్టుకొని నిలబడడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేరళ రాష్ట్రంలో ఏ విధమైన పరిపాలన కొనసాగుతుందో పరిశీలించి విద్యావంతులను రాజకీయాల్లోకి ఎంపిక చేసినట్లైతే ఇలాంటి సమస్యలు తలెత్తవని ప్రజలు కోరుకుంటున్నారు.



### తిట్ల పురాణంతో నీతిమాలిన రాజకీయాలు.

అధికార పక్షం ప్రతిపక్షం అనే తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రంలో తిట్లపురాణంతో నీతిమాలిన రాజకీయాలు నడుస్తున్నాయని ప్రజలు హేళన చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే, మంత్రులు, ముఖ్యమంత్రి అంటే ప్రజల్లో మంచి భావన ఉండేదని, నేడు ఉన్న పరిస్థితులలో రాజకీయ నాయకులను చూస్తే సామాన్యులు కూడా నవ్వుకునే పరిస్థితి తలెత్తిందని మేధావులు విమర్శిస్తున్నారు.

# మంత్రి మల్లారెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కాజీపేట, నేటిధాత్రి:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ లు చెప్పాలని కార్పొరేటర్ జక్కుల రవిందర్ యాదవ్ డిమాండ్ చేశారు. మంత్రి మల్లారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని తెలియచేశారు. ఈ సందర్భంగా జక్కుల రవిందర్ యాదవ్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న మల్లారెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని అసభ్యకరమైన రీతిలో దుర్భాషలాడటం సిగ్గుచేటని అన్నారు. మంత్రి మల్లారెడ్డి వెంటనే పదవికి రాజీనామా చేసి రేవంత్ రెడ్డిని క్షమాపణ కోరాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన మంత్రి దిష్టిబొమ్మకు దహన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ మాట్లాడుతూ ప్రజల ఆస్తులను అక్రమంగా దోచుకున్నదే కాకుండా, నిలదీసిన వారిపై అసభ్యకరంగా తప్పుడు మాటలు మాట్లాడడం సరైనది కాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రమంతటా దళిత బంధును అమలుచేసి చూపించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తలచుకుంటే టీఆర్ఎస్ నాయకులకన్న ఎక్కువగా మాట్లాడగలరని, అది సరైన పద్ధతి కాదని, టీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అహంకారపురిత ధోరణిని విడనాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సందేలా విజయ్ కుమార్, కాసర్ల నగేష్, మెరుగు రాజయ్య, తోట్ల రాజు యాదవ్, లక్కీబాయ్, మహేందర్ రెడ్డి, మహమూద్, శోభారాణి, మానస, అర్చన, ఉమా తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన గాయత్రి రవి

**వరంగల్,నేటిధాత్రి:** వరంగల్ జిల్లాకు విచ్చేసిన సీఎం కేసీఆర్ కు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) స్వాగతం పలికారు. ప్రణాళికా సంఘం అధ్యక్షులు బోయిన పల్లి వినోద్ కుమార్ తనయుడి వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి హెలికా ప్టర్ ద్వారా హన్మకొండ విచ్చేశారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సీఎం కేసీఆర్‌కు గాయత్రి రవి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ కవిత,జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి గాయత్రి రవి వివాహ వేడుకకు హాజరయ్యారు.



# టిబి మందులు పంపిణీ

**డెస్క్,నేటిధాత్రి:** క్షయ వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు గురువారం నాడు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అలియా టిబి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ టిబి రోగి మందులను క్రమం తప్పకుండా వాడాలని మందులతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలి అని అప్పుడే వారు త్వరగా కోలుకుంటారు క్షేమంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎమ్ లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** కాకతీయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నా ఒప్పంద అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఉపకులపతి ప్రొఫెసర్ టీ. రమేష్ కు విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘం గురువారం వినతిపత్రం సమర్పించారు. ఇందులో ముఖ్యంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల యొక్క సర్వీస్ రాటిఫికేషన్ చేయాలని, రిటైర్డ్ అయిన మరియు అకాల మరణం జరిగిన 20 లక్షల రూపాయల వరకు ఇన్వాలి, పీహెచ్డీ గైడ్ షిప్ ఇవ్వాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల అందరికీ జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని, డాక్టర్ మదన్ కుమార్ కమిటీ రిపోర్టు నీ అమలు చేయాలని, కాంట్రాక్ట్ అధ్యాపకులకు పరిపాలన పదవులు కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ అధ్యాపకులు సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ డి ప్రసాద్ ఉపాధ్యక్షులు డాక్టర్ టీ. నాగయ్య, జాయింట్ సెక్రెటరీ చందులాల్, సలహాదారులు డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ రణధీర్ రెడ్డి డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.



# ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లను బలోపేతం చేయాలి

- సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై ఉన్నతాధికారులతో సమావేశం.
- బల్దియా మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, నేటిధాత్రి :** ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్(సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్) లను బలోపేతం చేయాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు.గురువారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఉన్నతాధికారుల తో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం పోతన నగర్,బాలసముద్రం లో కొనసాగుతున్న ద్వితీయ చెత్త తరలింపు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, బయోమితనైజేషన్ ప్రక్రియ ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, మెప్మా వారి సహకారం తో.డి.ఆర్.సి .సి.కేంద్రాలను మరింత సమర్థవంతం గా నిర్వహించేలా చూడాలని,ధర్మసాగర్, ఐనవోలు,రాంపూర్,వేలూరు ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు కోసం బల్దియా గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే ఫెన్సింగ్(కంచె ఏర్పాటు) పూర్తి చేయాలని, ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు విస్తృతం గా తనిఖీ లు చేపడుతూ చెత్తను రోడ్ లపై వేసే వారికి జరిమానాలు విధించేలా చూడాలని మేయర్ సి ఎం హెచ్. ఓ ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఈ. సత్యనారాయణ ,సి. ఎం హెచ్. ఓ. డా. రాజారెడ్డి, ఈ. ఈ .లక్ష్మారెడ్డి, డి. ఈ. నరేంధర్,సానిటరీ సూపర్ వైసర్లు సాంబయ్య,భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు

**హసన్ పర్తి,నేటిధాత్రి:** హసన్ పర్తి మండలంలోని గ్రామాల్లో బెల్టు షాపుల దందా విచ్చల విడిగా జరుగుతుంది. ఒక్కొక్క గ్రామంలో 5-10 బెల్టు షాపులు నడుస్తున్నట్టు సమాచారం సాదారణ రేట్ల కంటే ఎక్కువ ధరకు బెల్టు షాపులకు మద్యం అమ్మడంతో అధిక లాభాలు వస్తున్నాయని గ్రామాల్లోని బెల్టు షాపులకు వైన్ షాపు యజమానులు ప్రోత్సహిస్తున్నారని గ్రామల్లో పెద్ద సంఖ్యలో రెస్టారెంట్లలను తలపించే విధంగా మద్యం దందా నడుస్తున్నా సంబందిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.గ్రామాల్లో బెల్టు షాపులు ఎనీ టైం మందు (ఏటియం) అన్నట్లుగా అది గాంధీ జయంతి గాని ఆగస్టు-15 రోజు అయిన సమయం,సంధర్బం లేకుండా ఇష్టాను సారంగా నడుపుతున్నారు.వయసుతో నిమిత్తం లేకుండా బెల్టు షాపు నిర్వాహకులు మద్యం విక్రయించడంతో పిల్లలు, యువకులు మధ్యానికి బానిసై వారి భవిష్యత్తు అందకారంలోకి నెట్టి వేయ బడుతుందని తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని పత్యేక సంధర్భాల్లో వైన్ షాపులు బందు ఉన్నా బెల్టు షాపులో మందు దొరుకుతుందని మండల కేంద్రం నుండి పట్టణాల నుండి వచ్చి మద్యం తీసుకెల్తున్న సంధర్భాలు ఉన్నాయి.

### లాభాల కోసం అధిక ధరలకు

గ్రామాల్లోని బెల్టు షాపులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఒక్కో ఫుల్ బాటిల్ పై 80-100రూపాయలు ఎక్కువ ధరకు వేస్తున్నారని బెల్టు షాపు నిర్వాహకులు దానికి రెట్టింపుగా ఒక్కో బాటిల్ పై 160-200 రూపాయలు మద్యం ప్రియులపై భారం మోపుతున్నారు.ఈ విచ్చల విడి దందా పై పోలీసులు,ఎక్సైజ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.కొందరు బెల్టు షాపు నిర్వాహకులు వచ్చే లాభం సరిపోవట్లేదన్నట్టు మద్యాని కల్తీకి పాల్పడుతన్నారనే ఆరోపణలు ఉన్నాయి.



### రాజకీయ ,వైన్ షాపుయజమానుల చొరవతో తెరుచుకున్న బెల్టు షాపులు

హసన్ పర్తి మండలంలోని కొన్ని గ్రామాల్లో మహిళా సంఘాలు ఉద్యమించి గ్రామాల్లో బెల్టు షాపులు మూసివేయాలని సంతకాల సేకరణ చేసి సర్పంచులకు అందజేయగా గ్రామ పంచాయతీ తీర్మానం చేసి బెల్టు షాపులు మూసివేయగా లిక్కర్ మాఫియా,రాజకీయ నాయకుల నుండి ఒత్తిళ్లు రావడంతో బెల్టు షాపులు యదావిధిగా మళ్లీ తెరుచుకున్నాయి. ఎక్సైజ్ శాఖ,పోలీసు శాఖ వారు వచ్చినా మూసి వేయకుండా వారి ముందే లైసెన్స్ డు షాపులాగా బెల్టు షాపులు నిర్వహించడం గమనార్హం.

# కేయూ విసిని కలిసిన ఉస్మానియా యూనివర్సిటీ

**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డి రవీందర్ యాదవ్ గురువారం కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ను యూనివర్సిటీ క్యాంపస్లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఇరువురు విశ్వవిద్యాలయ అకాడెమిక్, అడ్మినిస్ట్రేషన్ మరియు తరగతుల ప్రారంభం గురుంచి ముచ్చటించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి వెంకట్రామరెడ్డితో కలిసి ఆచార్య డి రవీందర్ యాదవ్ ను శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు.



# మదర్ థెరిస్సా సేవలు మరువలేనివి

**కేయూక్యాంపస్,నేటిధాత్రి:** జనగామ ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయము ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ను గురువారం వీసీ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జనగామా లోని ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇమ్మడి శ్రీనివాసరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్ అధ్యాపకులు డాక్టర్ వేణుమాధవ్, సిహెచ్ శ్రీధర్ పాల్గొన్నారు.



# వీసిని కలిసిన ఏబివి కళాశాల అధ్యాపక బృందం



**కేయూక్యాంపస్,నేటిధాత్రి:** జనగామ ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయము ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ను గురువారం వీసీ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జనగామా లోని ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇమ్మడి శ్రీనివాసరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్ అధ్యాపకులు డాక్టర్ వేణుమాధవ్, సిహెచ్ శ్రీధర్ పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులు సభ్యత్వం పొందాలి

## అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కే. ప్రసాద్



**సుబేదారి (హనుమకొండ జిల్లా )నేటిధాత్రి:** అసంఘటిత కార్మికులు విధిగా సభ్యత్వం పొందాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రసాద్ సూచించారు .గురువారం సుబేదారి లోని కామన్ సర్వీస్ సెంటర్లో ఉచిత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు .భవన నిర్మాణ కార్మికులు ,తోపుడుబండ్ల, టైలర్ ,వ్యవసాయ కూలీలు, ఆటోడ్రైవర్లు తమ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ తో సిఎస్సి కేంద్రాల్లో కార్మిక శాఖ సభ్యత్వం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీధర్ బాబు, వినోద్ ,మహమ్మద్ అలీ, రజిత, వినోద, మధుకర్, కుసుమ ,శ్యాంసుందర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

# తల వంచేది లేదు..!
# తిరిగి చూసేదిలేదు..!

## నిఖార్సైన వార్తల ప్రయాణంలో
## ప్రజల పక్షాన ఇక మునుముందుకే...

www.netidhatri.com
నిఖార్సయిన వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
Webportal
You Tube

త్వరలో..

## ఇక మన నేటిధాత్రి 24X7
## యూట్యూబ్‌లో లైవ్ వీక్షించవచ్చు

# రెండు తెలుగు రాష్ట్రాల్లో...

అన్ని జిల్లా కేంద్రాల నుండి మరియు
మండలాల వారిగా నేటిధాత్రి లో
పని చేయుటకు అనుభవం కలిగిన
రిపోర్టర్‌లు కావలెను.
మీ పూర్తి వివరాలతో దరఖాస్తు ఈ
క్రింది మెయిల్ ఐడికి పంపిచగలరు.



KATTA RAGHAVENDAR RAO
Chairman & Managing Director

## NETIDHATRI
TELUGU DAILY NEWS PAPER

## SHAKTI TELIVISION BROADCASTING INDIA PVT. LTD.,

Head Office :- Plot No. B-105, Varad Vinayak CHS, Sector - 50, Seawoods, Nerul West, Navi Mumbai, Tal-Nerul (Thane-Zone) - 400706.

Branch Office :- Somajiguda, Khairathabad Circle, Hyderabad
Cell : 8297779999, 9908658888

# hrnetidhatri@gmail.com

# ఘాటైన మేలు...



హైదరాబాద్ : దైనందిన ఆహారపదార్థాల తయారీలో అల్లం ఉపయోగించడం సర్వసాధారణం. ఇందులోనూ టీ అలవాటున్నవారు ఈ చలి కాలంలో అల్లంతో చేసిన టీ తాగేందుకు ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అల్లం ఉపయోగించడం వల్ల చలికాలంలో రొంప పట్టదు. అంతే కాదు అల్లం వల్ల చర్మం, జుట్టుకు కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం... తలలో చుండ్రు సమస్య సాధారణంగా వస్తుంటుంది. ఎన్ని రకాల షాంపూలు వాడినా ఉపశమనం దొరకదు. కొంతమంది ఎక్కువ ఖర్చు పెట్టి పార్లర్లకు వెళ్ళి చికిత్సలు చేయించుకుంటారు. కానీ వాటి స్థానంలో అల్లం బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీమైక్రోబియల్ లక్షణాలు చుండ్రును నివారిస్తుంది. అల్లంలో ఉండే మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటివి జుట్టుకు పోషణను అందించి, జుట్టు రాలడాన్ని అరికడుతుంది. - పొడిగా మారిన జుట్టు పెళుసుగా మారి సులువుగా తెగిపోతుంది. ఇలాంటప్పుడు అల్లం సహజమైన కండీషనర్‌గా పనిచేసి జుట్టు తెగిపోవడాన్ని అరికడుతుంది. ఇది జుట్టులోని తేమను కోల్పోనివ్వదు. అల్లంలో ఉండే కొవ్వు ఆమ్లాలు జుట్టుకు పోషణను అందించి ఆరోగ్యంగా, బలంగా మారుస్తాయి. ఇందులో ఉండే ''జింజెరాల్'' రక్తనాళాలను విశ్రాంత పరచి రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది కేశాలకు అవసరమైన పోషణను అందించి జుట్టును పెరిగేట్టు చేస్తుంది. హెయిర్ మాస్క్ తయారు చేసుకునే విధానంటేబుల్ స్పూన్ తురిమిన అల్లంను చిన్న గిన్నెలో తీసుకుని దానికి కొబ్బరినూనె చేర్చి బాగా కలపాలి. ఐదునిమిషాలు ఆగి, జుట్టును పాయలుగా విడదీస్తూ మొత్తం పట్టేలా తలకు రాయాలి. ఐదు నిమిషాలు పాటు మర్దన చేసుకోవాలి. అరగంట తరువాత చల్లని నీటితో షాంపూను ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ఆశించిన ఫలితాన్ని పొందవచ్చు. తురిమిన అల్లం 2 టేబుల్ స్పూన్లు తీసుకుని దీనిలో కొద్దిగా నిమ్మరసం, నువ్వులనూనె చేర్చి బాగా కలపాలి. దీన్ని ఐదు నిమిషాలు పాటు జుట్టుకు మర్దన చేసుకోవాలి. అరగంట తరువాత జుట్టును షాంపూ ఉపయపోగించి చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే మంచింది. టేబుల్ స్పూన్ల తురిమిన అల్లం, టేబుల్ స్పూన్ తురిమిన దోసకాయ, 1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనె 1 టేబుల్ స్పూన్ తులసి నూనె ఒకదాని తరువాత ఒకటి వేసి మిశ్రమాన్ని తయారు చేయాలి. ఐదు నిమిషాలు ఆగి జుట్టుకు పట్టించాలి. ఐదు నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. అరగంట తరువాత చల్లని నీటితో షాంపూను ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. దోసకాయలో ఉండే విటమిన్ ఎ, సిలికా, సల్ఫర్ జుట్టు రాలడాన్ని అరికట్టి ఎదుగుదలకు సహకరిస్తాయి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే మంచిది.

# మటుమాయం...



హైదరాబాద్ : సాధారణంగా మన శరీర తత్వాన్ని బట్టి, తినే ఆహారాన్ని బట్టి, సూర్యరశ్మి చర్మంపై ఎక్కువుగా పడటం వలన మొటిమలు వస్తూ ఉంటాయి. ఇవి ఎంతో ఇబ్బందిని కలిగిస్తాయి. ముఖముపై నల్ల మచ్చలు ఏర్పడుతుంటాయి. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు చర్మానికి సన్ స్క్రీన్ లోషన్స్ అప్లై చేయడం మంచిది. అలాగే కొన్ని గృహ చిట్కాలను పాటించడం వల్ల మొటిమల నుంచి విముక్తి పొందవచ్చు అవి ఏమిటో చూద్దాం. ఒక టమాటా తీసుకొని పేస్టు చేసి టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసి బాగా మిక్స్ చేయాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తరువాత వేడి నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయాలి. కలబంద గుజ్జుని తీసి 5 నిమిషముల పాటు ఎండపెట్టాలి. తరువాత దానిలో ఎండిన నిమ్మపండు రసాన్ని 5-6 చుక్కలు కలపాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి 15 నిమిషముల తరువాత నీటితో కడగాలి. ఒక ఉల్లిపాయను తీసుకొని ముక్కలుగా కట్ చేసి, మిక్సర్ సహాయంతో పేస్టు చేయాలి. తరువాత ఆ పేస్టు నుంచి నీటిని వడపోసి పిప్పిని మాత్రమే ముఖానికి అప్లై చేసి కొన్ని నిమిషముల తరువాత ముఖాన్ని నీటితో కడగాలి. ఇలా వారానికి 3సార్లు చొప్పున చేయడం వలన ముఖంపై మచ్చలు తొలగిపోయి కాంతివంతంగా మారుతుంది.రెండు టేబుల్ స్పూన్ల గంధపు పొడిని తీసుకొని సరిపడే గులాబీ నీటిని కలిపి పేస్టు తయారు చేయాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి ఎండిన తరువాత నీటితో కడగాలి. ఇది చర్మానికి మంచి మెరుపును ఇస్తుంది చిటికెడు పసుపు తీసుకుని దానిలో నిమ్మరసాన్ని కలిపి పేస్టు తయారు చేయాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి నీటితో కడగాలి. దీని వల్ల ముఖముపై మచ్చలు తొలగిపోతాయి.

# మార్గాలు అన్వేషించాలి



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): కొంతమంది యువకులు జీవితంలో ఏదో సాధించాలని ముందుకు నడుస్తుంటారు. మరికొందరు జీవితంలో ఏది దొరికితే దానితోనే సంతృప్తిని పొందుతుంటారు. మరికొందరు వీటికి భిన్నంగా చేస్తున్న పనిలోనూ, ఉద్యోగంలోనూ ఉన్నత స్థానాన్ని పొందాలని అనుకుంటుంటారు. ఏ రంగంలోవారైనా సరే.. అందులో తమదైన విజయాన్ని సాధించాలనే తపన ప్రతిఒక్కరిలో వుంటుంది. అయితే తపన ఉంటే చాలదు. విజయం కోసం కొన్ని మార్గాలు అన్వేషించాలి. విజయాన్ని సొంతం చేసుకోవడం ఎలా అన్నది పెద్ద ప్రశ్న. దానికి సమాధానమే ఈ చిన్న వ్యాసం... చేస్తున్న ఉద్యోగాలలో మంచి విజయాలను సాధించాలంటే ముందుగా మనలో కృషి, పట్టుదల, ఏకాగ్రత ఎంతో అవసరం. వాటితోపాటు సానుకూల దృక్పథం, తగిన నైపుణ్యాన్ని చూపించుకోగలిగితే అందుకోలేనంత ఎత్తుకు సైతం సులభంగా ఎదిగిపోవచ్చు. సమయానుకూలంగా మనల్ని మనం మార్చుకుంటూ.. మన ఆలోచనలను గమనించుకుంటూ.. కొత్త తరానికి అనుగుణంగా కొత్త విధానాలను అలవాటు చేసుకుంటూ వీలుగా మలుచుకోవాలి. అప్పుడే మనం విజయంవైపు నడవగలుగుతాము. నిరాశ చెందకుండా... కొంతమంది జీవితంలో ఏదీ సాధించలేక ఎల్లప్పుడూ ఓటమికి గురవుతుంటారు. అటువంటి సమయాల్లో నిరాశపడకుండా మన ఓటమికి గల కారణాలను లెక్కవేసుకోవాలి. దానిలో వున్న లోపాలను సవరించుకుని, దానికి తగ్గట్టుగా కొన్ని మంచి సలహాలను జోడించుకుంటే విజయం తప్పకుండా వరిస్తుంది. ముందుగా మీరు చేస్తున్న రంగంలో మీకు మీరుగానే వుండాలి. ఇతరులు ఏదో అనుకుంటున్నారని, వారు చెప్పిన విధంగా మన జీవన శైలిని మార్చుకోవడం అంత మంచిది కాదు. మీకు మీరుగా వుంటూ.. మీలో వున్న నైపుణ్యాన్ని వ్యక్తపరుచుకునేందుకు ముందుకు సాగిపోవాలి. ఇతరులు లేదా సహోద్యోగుల మాటలు విని కష్టాలు కొని తెచ్చుకోవద్దు. మనదైన ఆలోచన దృక్పథంలో ముందడుగు వేస్తేనే విజయం మన వెనకే వస్తుంది. మీరు ఏ రంగంలో అయితే పనిచేస్తున్నారో ఆ రంగంలో మీరు చేస్తున్న పనిలోనే వైవిధ్యాన్ని ప్రదర్శించడానికి ప్రయత్నాలు చేయండి. అప్పుడే మీ పేరు ఆ రంగంలో ఒక బ్రాండ్ గా మారిపోతుంది. తమదైన ప్రత్యేకతను చూపించుకుంటూ ముందుకు సాగిపోతే.. ప్రతి ఒక్క పనిలోనూ మీ పేరే ఒక బ్రాండ్ గా నిలిచిపోతుంది. ఇలా చేస్తే మీరు ఎందులోనైనా మంచి విజయాలను సాధిస్తారు. మీరు చేస్తున్న పని ఇతరులకు నచ్చుతుందా లేదా అన్న విషయం గురించి అనవసరంగా ఆలోచించుకుంటూ సమయాన్ని వృధా చేసుకోకండి.

ముందుగా ఆ పని మీకు నచ్చుతుందా ? లేదా ? అన్న దానిపై మీ సమయాన్ని కేటాయించండి. ఒకవేళ మీరు చేసే పని ఎవరికైనా నచ్చకపోతే వారితోనే అందులో వున్న లోపాల గురించి అడిగి తెలుసుకోండి.. లేదా సున్నితంగా వారిని తిరస్కరించండి.. లేదా మీకై మీరే ఆ తప్పులను సరిదిద్దుకోవడానికి ప్రయత్నించండి. మీరు చేస్తున్న పనిలో మీకేమైనా కష్టంగా అనిపిస్తే.. అందుకు మీకు సహకరించేవారిని ఎంచుకోండి. అందులో వున్న లోటుపాట్ల గురించి వారితో అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నించండి. దాంతో మీరు ప్రశాంతంగా మీ నిధులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించుకోవచ్చు.

# అదెలాగంటే...



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్):మహిళలు నిద్ర లేచింది మొదలు ఇంట్లో పనులతో బిజీ అయిపోతారు. ఇంటి పనులు, వంట పనులతో పాటు పిల్లలను రెడీ చేయడం, అందరికీ అన్నీ అందించడంలో నిమగమవుతారు. ఆకలి వేస్తున్నా పనుల ఒత్తిడితో తినేందుకు సమయం ఉండదు. అల్పాహార విషయంలో జాప్యం ఏర్పడుతుంది. లేదంటే ఏదో కొంచెం తిన్నామనిపిస్తుంటారు. కొందరైతే కేవలం టీ తో సరిపెట్టుకుంటారు. మరి కొందరైతే నేరుగా మధ్యాహ్నం భోజనం చేస్తారు. ఉద్యోగం చేసే మహిళలకైతే ఈ సమస్య మరీ ఎక్కువగా. ఉదయం తీసుకునే అల్పాహారం ఎంత ఆరోగ్యకరమైనదైతే రోజు అంత ఉత్సాహంగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. అదెలాగంటే... అల్పాహారం తీసుకోవడం ద్వారా వాటి నుంచి వచ్చే శక్తి రోజువారి పనులు సక్రమంగా సాగుతాయి. ఏ విషయమైన సరిగా ఆలోచించగలుగుతాం. ఆరోగ్యవంతమైన అల్పాహారం వల్ల మంచి జీవన విధానం అలవడుతుంది. ఈ విషయంలో జాప్యం ఏర్పడితే శరీరానికి అవసరమైన పోషకాలలో లోపం ఏర్పడుతుంది. ముఖ్యంగా పిల్లలకు సరైన పోషకాహారం పెట్టకపోతే వారి ఎదుగుదలలో మార్పులు చోటుచేసుకుంటాయి. పెద్దయ్యే కొద్ది వారి జీవన విధానంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటాయి. సాధారణంగా ఉదయం లేవగానే రక్తంలో షుగర్ లెవెల్స్ తక్కువ స్థాయిలో ఉంటాయి. అందుకే నిద్ర లేవగానే బుర్ర పనిచేయదు. కాస్త టీ లేదా కాఫీ తాగితే పనులు మొదలు పెట్టవచ్చని చెబుతుంటారు. కానీ వాటికి బదులు అల్పాహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తుంది. సరైన జీర్ణ వ్యవస్థ లేకుంటే ఆరోగ్యవంతంగా లేనట్టే. సరైన ఆరోగ్యం లేకుంటే పనిపై శ్రద్ధ తగ్గుతుంది. పనిపై తగిన శ్రద్ధ పెట్టాలంటే అల్పాహారం తప్పనిసరి. అల్పాహారం అంటే ఏదోకటి తినేస్తే సరిపోదు. పండ్లు, కూరగాయలు అందులో భాగం చేసుకోవాలి. ఇది బరువు నియంత్రణకు ఉపయోగపడుతుంది. పీచు పదార్థాలు ఎక్కువసేపు పొట్ట నిండిన అనుభూతిని కలిగిస్తాయి. స్నాక్స్ వంటి వాటి జోలికి పోకుండా చేస్తుంది.

# కేన్సర్, గుండెజబ్బులకు "విటమిన్ డి" పనిచేయదు




హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): విటమిన్ డి కోసం ప్రత్యామ్నాయంగా వాడే పిల్స్ తో ఉపయోగం లేదని... ఆ పేరుతో విలువైన ధనాన్ని, మానసిక ప్రశాంతతను కోల్పోరాదని నిపుణులు హితవు పలుకుతున్నారు. ముఖ్యంగా భారతీయుల విషయంలో విటమిన్ డి లోపంపై అసలు అధ్యయనాలే జరగలేదని, పాశ్చాత్య దేశాల్లో జరిగిన శ్యాంపిల్ స్టడీస్ నే ఇండియాలోని పేషెంట్లకు కూడా అన్వయింపజేస్తూ ప్రజల్ని పక్కదోవ పట్టిస్తున్నారని వారంటున్నారు. విటమిన్ డి సూర్యకాంతిలో సహజంగా లభిస్తుంది. అయితే అర్బన్ ఏరియాల్లో సూర్యకాంతికి దూరంగా ఉండేవారు కృత్రిమంగా పిల్స్ లేదా చేపనూనె (ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ కోసం) ను వాడుతారు. అయితే విటమిన్ డి లోపించిందన్న పేరుతో గుండెజబ్బులు, కేన్సర్ వంటి వ్యాధులు నిరోధించుకునేందుకు వాడే పిల్స్ తో ఎలాంటి ఉపయోగం లేదని ఆనందరాజా అనే కార్డియాలజిస్ట్ కరాఖండిగా చెబుతున్నారు. ఈయన ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో 18 ఏళ్ల పాటు పని చేశారు. ఆ తరువాత ఇప్పుడు పాండిచ్చేరిలో సొంత క్లినిక్ నిర్వహిస్తున్నారు.చాలా మంది హర్ట్ పేషెంట్స్ కు విటమిన్ డి లోపం ఉందని, అయితే ఆ లోపంతోనే గుండెజబ్బులు వస్తున్నాయని మాత్రం ఆయన చెప్పడం లేదు. దీనిమీద ఐదేళ్లుగా సుదీర్ఘమైన ఓ అధ్యయనం జరుగుతోంది.

ఆ వివరాలు న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ అనే హెల్త్ మేగజైన్లో అచ్చుయ్యాయి. విటమిన్ డి, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ ఎలా పనిచేస్తాయనే విషయంలో దాదాపు 26 వేల మంది మీద అధ్యయనం చేశారు. అందులో తేలిందేమంటే.. విటమిన్ డి పిల్స్.. కేవలం మానసిక సంతృప్తినిచ్చేవే (ప్లాసిబో) తప్ప అది కేన్సర్, గుండెజబ్బుల విషయంలో వర్క్ చేస్తుందని నిర్ధారణ కాలేదు. చేపనూనెలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ విషయంలో కూడా ఇదే తేలింది. అయినప్పటికీ విటమిన్ డి సప్లిమెంట్స్ ను డాక్టర్లందరూ పెద్దఎత్తున ప్రిస్క్రైబ్ చేస్తున్నారు. ఈ వ్యాపారం 2020 నాటికి 2.5 బిలియన్ డాలర్లకు చేరుతుందని హెల్త్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2014 తో పోలిస్తే ఇది ఆనాటికి 11 శాతం పెరుగుతుందంటున్నారు. అంటే నిర్ధారణ కాని అంశం మీద ఎన్ని కోట్ల రూపాయలు మనం తగలేస్తున్నామో అర్థం చేసుకోవచ్చు. అమెరికా అధ్యయనాలు, చైనాలో జరిగిన అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తుండడం విశేషం.

అయితే దీన్ని భారత్ కు ఎలా అన్వయించుకోవాలనే విషయంలో భారత వైద్యులకు అసలు అవగాహనే లేదు. అసలు టెస్ట్ రిజల్ట్స్ ని ఎలా నిర్ధారించుకోవాలి, ఆ రిపోర్టును ఎలా నిర్వచించుకోవాలో మనవాళ్లకు అవగాహన లేదంటున్నారు. ఇండియాలో రెండేళ్ల క్రితం క్లినికల్ బేస్ట్ స్టడీ ఒకటి జరిగింది. 26 వేల పైగా పేషెంట్ల హెల్త్ రిపోర్టులు చెక్ చేస్తే.. వారిలో 93 శాతం మందికి విటమిన్ డి లోపం ఉన్నట్టు గుర్తించారు. ఆ ఒక్క లోపం మినహా వారి ఆరోగ్యంలో మరెలాంటి సమస్యలూ కనిపించలేదు. అంటే ఇండియాలో విటమిన్ డి లోపం, ఇతర సీరియస్ జబ్బుల మధ్య ఉన్న సంబంధంపై అసలు అధ్యయనాలు జరగలేదు. అయితే ఇలాంటి అధ్యయనాలు మన పక్కనే ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్ లలో జరగడం విశేషం. ఇక మనవాళ్లు మాత్రం పాశ్చాత్య దేశాల్లోని డాటా తెప్పించుకునే మన పేషెంట్స్ ను ట్రీట్ చేస్తున్నారు తప్ప.. ఇక్కడి గాలి, వెలుతురు, వెలుతురులో మనవాళ్లు ఉండే సమయం, ఆహార అలవాట్లు.. వంటివాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. పాశ్చాత్య రిపోర్టుల మీదనే ఆధారపడి ప్రిస్క్రిప్షన్ రాయడం, ట్రీట్ మెంట్ ఇవ్వడం చేస్తున్నారు.ఫైనల్ గా మనవాళ్లు చెబుతున్నదేంటంటే.. అన్ని విటమిన్లతో మానవ శరీరానికి లాభం ఉన్నట్టే విటమిన్ డి తో కూడా ఉంది. దానివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అంతే కానీ.. ప్రత్యేకంగా గుండెజబ్బుల విషయంలో దానికి సంబంధం ఉందన్నది రుజువు కాలేదు. అయితే ఇండియన్ విటమిన్ డి లెవల్ డాటా ప్రకారం.. మనవాళ్లంతా విటమిన్ డి లోపంతోనే ఉన్నారు. ఔట్ డోర్లలో పని చేసేవారికి కూడా ఇది వర్తిస్తుంది. దీన్నిబట్టి డార్కర్ స్కిన్ ఉన్నవాళ్లు (ఇండియన్స్) సూర్యరశ్మిలో ఉన్నా విటమిన్ డి ని అందుకోలేకపోతున్నారని, పాశ్చాత్య దేశాల్లోని ఫెయిర్ కలర్ ప్రజల కన్నా నలుపు చాయలో ఉండే ఇండియన్స్ కి విటమిన్ డి అవసరం అంతగా లేదన్న అంచనాకు వచ్చేశారు.

ఇక నొప్పులు, అలసట వంటి సమస్యలకు విటమిన్ డి తో సంబంధం లేదని, అందుకు ఎముకల సాంద్రత తక్కువగా ఉండడమే కారణమై ఉంటుంది అంచనా వేస్తున్నారు. కాబట్టి విటమిన్ డి పిల్స్ ను వాడాల్సిన అవసరం లేదని వారు ఘంటాపథంగా సూచిస్తున్నారు.

# చర్మ రక్షణతో పాటు..



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్):చలికాలంలో చర్మం రక్షణకు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటారో.. అదే విధంగా కేశ రక్షణకూ అంతే జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే.. ఈ కాలంలో అనారోగ్య సమస్యల కారణంగా జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. దాంతో పాటు పొడిబారుతుంటుంది. అందుకు రకరకాల షాంపూలు, నూనెను వాడుతుంటారు. వీటిని వాడడం వలన ఎలాంటి ఫలితాలు ఉండవు. కాబట్టి ఇంట్లో సహజసిద్ధమైన పదార్థాలతో కేశ రక్షణ ఎలా చేయాలో చూద్దాం... చాలామంది తలస్నానం చేసిన తరువాత కేశాలను వివిధ రకాలుగా కొప్పు వేస్తుంటారు. ఇలా చేసినప్పుడు జుట్టు బిగుతుగా ఉంటుంది. దాంతో జుట్టు రాలే సమస్య అధికంగా ఉంటుంది. జుట్టు చిట్లే అవకాశాలున్నాయి. అంతేకాకుండా తలనొప్పి వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. కనుక కొప్పులను వేయడం మానేయండి. కొప్పుకు బదులుగా జడ వేసుకుంటే మంచిది. ఈ కాలంలో రోజూ తలస్నానం చేయడం వలన వెంట్రుకలకు పోషణనిచ్చే సహజ నూనెలు తొలగిపోయి జుట్టు బలహీనంగా, జీవం కోల్పోయినట్టుగా కనిపిస్తుంది. కనుక వారంలో రెండుసార్లు జుట్టును శుభ్రం చేయడం మంచిది. షాంపూతో తలస్నానం చేసిన తరువాత జుట్టుకు కండిషినింగ్ తప్పనిసరిగా చేయాలి. కండిషినింగ్ చేస్తే వెంట్రుకలు అంతగా పొడిబారవు. వారంలో ఓసారి గోరువెచ్చటి కొబ్బరి నూనెతో లేదా బాదం నూనెతో తలకు మర్దన చేసుకోవాలి. దీంతో తల భాగంలో రక్తప్రసరణ బాగా జరుగుతుంది. జుట్టుకు కావలసిన పోషకాలు కూడా అందుతాయి. దాంతో జుట్టు పొడిబారడం తగ్గి చుండ్రు సమస్య పోతుంది. తడి జుట్టును ట్రిమ్ చేస్తే జుట్టు దృఢత్వాన్ని కోల్పోతుంది. అందువలన ట్రిమ్మింగ్ చేయకండి..

# పంప్‌కిన్‌తో ఐస్‌క్రీమా.. ఎలా చేయాలో చూద్దాం.



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్):గుమ్మడి కాయ ఆరోగ్యానికి చాలా మంచిది. పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుతుంది. గొంతునొప్పిగా గుమ్మడి కాయ జ్యూస్‌లా చేసుకుని తీసుకుంటే ఫలితం ఉంటుంది. అలాకాకుంటే.. ఐస్‌క్రీమ్ కూడా తీసుకోవచ్చు.. మరి పంప్‌కిన్ ఐస్‌క్రీమ్ ఎలా చేయాలో చూద్దాం..కావలసిన పదార్థాలు:గుమ్మడి గుజ్జు - 2 స్పూన్స్అరటిపండు - 1వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - ఒకటిన్నర స్పూన్మాపిల్ ఎక్స్‌ట్రాక్ట్ - ఒకటిన్నర స్పూన్చాక్లెట్ చిప్స్ - పావుకప్పుతేనె - కొద్దిగా.తయారీ విధానం:ముందుగా బ్లెండర్‌లో గుమ్మడి గుజ్జు, అరటిపండు, తేనె, వెనీలా, మాపిల్ ఎక్స్‌ట్రాక్ట్ వేసి బాగా కలిసేలా బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమం బాగా మెత్తని పేస్ట్‌లా తయారైన తరువాత అందులో చాక్లెట్ చిప్ వేసి అరగంట పాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. అంతే టేస్టీ టేస్టీ పంప్‌కిన్ ఐస్‌క్రీమ్ రెడీ.

# టేస్టీ టేస్టీ కాలీఫ్లవర్ పకోడీ.. ఎలా..?

హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): గోబీపువ్వు రోజూ ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి కావలసిన పోషక విలువలు పుష్కలంగా అందుతాయి. వ్యర్థపదార్థాలను బయటకు పంపుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అధిక బరువు గలవారు గోబీ జ్యూస్ సేవిస్తే బరువు అదుపులో ఉంటుంది. ఇక పిల్లల విషయానికి వస్తే వారికి బయట దొరికే ఆహార పదార్థాలు ఎక్కువగా నచ్చుతున్నాయి. అందుకు కారణం ఇంట్లో వారికి సరైన ఆహారం లేక పోవడమే.చిన్నారులకు నచ్చే విధంగా స్నాక్స్ వంటి వంటకాలు తయారుచేసిస్తే వారు బయట ఆహారాలు భుజించడానికి ఇష్టపడరు. మరి అది ఎలా సాధ్యమని ఆలోచిస్తున్నారు.. గోబిపువ్వే. ఇది ఆకలి నియంత్రణకు చాలా మంచిది. కనుక దీనితో పకోడీలు ఎలా చేయాలో చూద్దాం.కావలసిన పదార్థాలు:కాలిఫ్లవర్ - 1మొక్కజొన్న పిండి- అరకప్పునూనె - సరిపడాఉప్పు - తగినంతకారం - సరిపడాకలర్ పొడి - కొద్దిగా.తయారీ విధానం:ముందుగా గోబీపువ్వును చిన్న చిన్నగా కట్ చేసుకోవాలి. ఆ తరువాత వేనీళ్లతో వాటిని శుభ్రం చేసుకోవాలి. ఇప్పుడు ఈ పువ్వుల్లో కొద్దిగా ఉప్పు, కారం, మొన్నజొన్న పిండి, మిరియాల పొడి, కలర్ పొడి వేసి బాగా కలుపుకోవాలి. 15 నిమిషాల పాటు అలానే ఉంచి ఆ తరువాత బాణలిలో నూనెను పోసి వేడయ్యాక వాటిని వేయించుకోవాలి. అంతే టేస్టీ అండ్ హెల్తీ కాలీఫ్లవర్ పకోడీ రెడీ.

నేటిధాత్రి

# మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మ దహనం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో



**చిట్యాల(జయశంకర్ భూపాలపల్లి జిల్లా),నేటిధాత్రి:** మండలంలో గురువారం రోజున చిట్యాల మండలంలోని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పై మంత్రి మల్లారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లుచ్చా మంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భానోత్ శ్రీనివాస్ నాయక్,గడ్డం కొమురయ్య , గోపగాని శివకృష్ణ , సదానందం,సురేష్ గోపగాని ప్రశాంత్,నరేష్ ,రాకేష్,సృజన్,కార్తీక్ , కృష్ణ గౌడ్,హరీష్ ,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు..

# నవాబుపేట అంగన్వాడీలో కరోనా నివారణ చర్యలు



**చిట్యాల, నేటిధాత్రి:** సెప్టెంబర్ ఒకటి నుంచి రాష్ట్రంలోని విద్యాసంస్థలు, అంగన్వాడీలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది కరోనా నివారణ చర్యలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 20 నెలల నుంచి ప్రపంచ మానవాళిని అతలాకుతలం చేస్తున్న కరోనా మహమ్మారి వైరస్ మూలంగా విద్యాసంస్థలు, అంగన్వాడీలు మూతపడడంతో ప్రభుత్వం ఆన్లైన్ తరగతులను ప్రారంభించగా విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లకు అలవాటు పడి మానసిక ఒత్తిడికి లోనయ్యారని, ప్రస్తుతం కరోనా కేసులు తగ్గుముఖం పట్టడంతో ప్రభుత్వం విద్యాసంస్థలను, అంగన్వాడీలను తెరిచి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నందున పిల్లలకు కరోనా వ్యాధి సోకకుండా అంగన్వాడి సెంటర్ లో హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించడం జరిగిందని, అంగన్వాడి కేంద్రం చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా చేయించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.

# విశ్వమాతకు ఘన నివాళి

### మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా నిరుపేదలకు పండ్లు పంపిణీ



**మిర్యాలగూడ,నేటిధాత్రి:** చిరునవ్వుతోనూ శాంతిని చిగురింపజేయవచ్చని మానవాళికి మహత్తర సందేశమిచ్చిన గొప్ప మానవతావాది..భారత రత్న, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మదర్ థెరిస్సా అని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కొనియాడారు. మదర్ థెరిస్సా 111వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని హెల్పింగ్ హ్యాండ్స్ కార్యాలయంలో ఆ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు మదర్ థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు. మదర్ థెరిస్సా చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మదర్ థెరిస్సా నాటి ఒట్టోవాన్ ఎంపైర్ లోని స్కోప్జీ నగరంలో 26, ఆగష్టు, 1910లో జన్మించారు. 12 ఏండ్ల వయసులోనే ఆమెలో సేవాగుణం చిగురించిందన్నారు. ప్రపంచానికి ప్రేమతత్వాన్ని నేర్పిన గొప్ప ప్రేమమూర్తి అని అన్నారు. వంద మందికి సాయం చేయలేకపోతే కనీసం ఒక్కరికైనా సాయం చేయాలని అందరిలో స్ఫూర్తి నింపిన మదర్ సేవలు అనిర్వచనీయమని అన్నారు. 1928లో ఐర్లాండ్ నుంచి భారత దేశానికి వచ్చిన మదర్ కలకత్తా లోని సెయింట్ మేరీస్ బాలికల పాఠశాలలో కొంతకాలం పనిచేశారు. ఈ క్రమంలో కలకత్తాలోని మురికివాడల్లో అభాగ్యుల దయనీయ స్థితిని కళ్లారా చూసి ఆమె చలించిపోయారు. అనంతరం మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థను ఏర్పాటు చేసి నిరుపేదలకు సాయం అందించారు. ప్రేమను విశ్వవ్యాప్తం చేయండి...మీ వద్దకు వచ్చేవారంతా సంతోషంగా ఉండే విధంగా చూడాలంటూ ప్రజా సేవకులను ప్రోత్సహించారు. కుష్టు, కలరా, ఎయిడ్స్ రోగులను అక్కునచేర్చుకొని ఆమె సేవలందించేవారు. ఆమె సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1980లో ఆమెను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. అంతకుముందు ఆమెకు 1962లో రామన్ మెగసెసే శాంతి పురస్కారం, 1979లో నోబెల్ శాంతి పురస్కారం వరించాయి. 4,సెప్టెంబర్, 2016లో వాటికన్ సిటీలో జరిగిన సమావేశంలో పోప్ ఫ్రాన్సిస్ ఆమెకు సెయింట్ హుడ్ ను ప్రదానం చేశారు. ఈనెల12న బ్రిటన్ ప్రభుత్వం ఆమె ఫొటోతో కూడిన స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేసిందని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతీ ఒక్కరూ మదర్ చూపిన సేవా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోగుల సందీప్ ,పగిల్ల కళ్యాణ్, యాదగిరి,లింగరాజు, షాకేర్, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య, రోహిత్, సాయి,శివ శంకర్, మదీహ ఫాతిమా,ఫరోజా,షాహేద, శ్వేత, సమ్రీన్, ఆఫరా, రుబీన, రుహీన, తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్గా విధులకు హాజరు కావాలి: పొలం రాజేందర్



మహాముత్తారం నేటిదాత్రి పలిమెల మండలంలో ఎమ్మార్వో ఆఫీసు భవన నిర్మాణం జరిగి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు తాసిల్దార్ఆఫీస్ లో అధికారులు లేకపోవడమనేది చాలా విడ్డూరంగా ఉందని వారు అన్నారు గురువారం రోజున ప్రజా సంఘాల సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పొలం రాజేందర్ హాజరై మాట్లాడుతూ ప్రజల పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాలు ఏర్పాటు చేసిందని ఇప్పటి వరకు ప్రజలకు అందుబాటులోకి ఈ మండలం లో ఏ ఒక్క అధికారి కూడా ఉండటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు అదేవిధంగా మండలంలో ఉన్న గిరిజనులు గిరిజనేతరులు వేల ఎకరాల్లో భూమి సాగు చేసుకుని గత పది సంవత్సరాల నుండి ఈ ఈభూమిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ ఉంటే రైతుల భూములు ఎక్కడున్నా భూస్వాములు పెట్టుబడిదారులు పట్టాలు చేయించుకొని రైతుల పొట్ట కొడుతున్నారనివారు ఆవేదన వ్యక్తం చేశారు అదే విధంగా గోదావరి ఒడ్డున పెట్టుకొని పంట పొలాలకు నీళ్లు లేని పరిస్థితి ఏ మండలంలో ఉంది అని అన్నారు రైతులు నాట్లు వేయకుండా కన్నీరు కారుస్తున్నారని లక్షల కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు నిర్మించి రాష్ట్ర ప్రభుత్వం గోదావరి తీర ప్రాంతంలో రైతుల భూములకు సాగునీరు అందించడం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు వెంటనే ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల ప్రజా సంఘాలు అన్నింటిని కూడగట్టుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం పై తగిన విధంగా మా పోరాటాలు ఉంటాయని వారు హెచ్చరించారు అదేవిధంగా నీలంపల్లి వాసులు కిష్టాపూర్ పాడులో సాగుచేసుకుంటున్న పోడు భూమి పై ఫారెస్ట్ అధికారులు వారిపై దౌర్జన్యం చేయకూడదని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం పోడు పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తామని అటవీ అధికారులను గిరిజన మరి గిరిజనేతరులపై దాడి చేస్తుందని హెచ్చరించారు కిష్టాపూర్ భూమి వాస్తవంగా నీలంపల్లి గ్రామస్తులు అనిదానికి తగిన ఆధారాలున్నాయని వారన్నారు ఇట్టి భూమిపై ఇకముందు కూడా ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపాలని హెచ్చరించారు లేనియెడల సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్ గిరిజన సంఘం నాయకులు శంకర్ రైతు సంఘం నాయకులు తిరుపతి కుమ్మరి చిన్న తదితరులు పాల్గొన్నారు

# వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రేవూరి



**దుగ్గొండి, నేటిధాత్రి:** మండలం బంధం పల్లి గ్రామానికి చెందిన డెండటి రాజేష్ మమతల దంపతుల వివాహ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే,భాజపా రాష్ట్ర నాయకులు రేవూరిప్రకాష్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయన వెంట వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాచర్ల దేవేందర్ గౌడ్,దళిత మోర్చా జిల్లా అధ్య క్షులు నల్లబెల్లి సుదర్శన్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాలా సతీష్, మం డల ప్రధాన కార్యదర్శి మోకీడే ప్రభాకర్,మాజీ ఎంపిటిసి కృష్ణ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన జలంధర్ రెడ్డి



**రాయికల్(జగిత్యాలజిల్లా)నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా వార్డు మెంబెర్స్ పోరం జిల్లా అధ్యక్షుడు,రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి ఏలేటి జలంధర్ రెడ్డి గురువారం రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని తన స్వగృహంలో మర్యాదపూ ర్వకం గా కలిశారు. అనంతరం రేవంత్ రెడ్డి తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి మరియు వార్డు సభ్యుల సమస్యలు, వారికి పంచాయతి పరిధిలో వారికి ఇవ్వవలసిన ప్రాధాన్యత గురించి చర్చించారు. ఈ అంశాల పై స్పందించిన రేవంత్ రెడ్డి ఈ సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తనని అన్నారు అని జలంధర్ రెడ్డి తెలియజేశారు.

# మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నర్సంపేట, నేటిధాత్రి :** రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శవయాత్ర నిర్వహించి దగ్ధం చేశారు. ఈసందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండెం రామానంద్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్య గౌడ్ , నర్సంపేట మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక నిన్న కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఆయనపై చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తూ ఖబడ్దార్ మల్లారెడ్డి నువ్వు గౌరవపదమైన మంత్రి పదవిలో ఉండి చిల్లర మాటలు మాట్లాడితే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిన్ను చూసి సిగ్గు పడేవిదంగా మీ మాటలు ఉన్నాయని ఆరోపించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రేపో మాపో కాలేజ్ లు, ఓపెన్ అవుతే కోట్ల రూపాయల పీజులను వసూలు చేసుకోవచ్చు అని చెప్పి చాటుగా వెళ్లి ముఖ్యమంత్రి కాళ్లుపట్టుకొని ఫిజులు వసూలు చేసే ప్రక్రియలో భాగంగా రేవంత్ రెడ్డిని దుర్భాషలాడటం పట్ల మంత్రి మల్లారెడ్డి ని తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నర్సంపేట సొసైటీ మాజీ చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మలుకల సాంబయ్య, ముత్తినేని వెంకన్న, నాడెం నగేష్, మేర్గు సాంబయ్య, తుమ్మలపెల్లి సందీప్ , లక్కార్స్ రమేష్ ,మాదాసి రవి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను విరివిగా పెంచాలి



కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి : పచ్చదనం పరిడవిల్లాలంటే మొక్కలను విరివిగా పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల సంక్షేమం కోసం ఉచితంగా పంపిణీ చేస్తున్న తాటి, ఈత మొక్కలను విరివిగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ అన్నారు. జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామంలో వెయ్యి మొక్కలను, కోరపల్లి గ్రామంలో 2 వేల మొక్కలను, తనుగుల గ్రామంలో 2 వేల మొక్కలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలు ఎక్కువగా పెంచితే వాతావరణం సమతుల్యంగా ఉంటుందని. సకాలంలో వర్షాలు కురవడంతో పాటు పచ్చని ప్రాంతంగా మంచిగా ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలోని ఇండ్ల సమీపంలోనే కాకుండా గౌడ కులస్తులకు తాటి వనాలు, ఈత వనాల వద్ద ఈ మొక్కలను పెంచుకొని వారి కుల వృత్తితో పాటు చెట్లను పెంచేందుకు అవకాశం ఉండే విధంగా ప్రభుత్వం దృష్టి సారించిందని. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. మొక్కల పెంపకానికి ప్రభుత్వం ఇస్తున్న చేయూతను తీసుకొని పచ్చటి వాతావరణం పరిడవిల్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కబీర్ దాస్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్లు మహేష్, విశ్వజ్ఞ గౌడ సంఘం నాయకులు ఆరెల్లి రాయమల్లు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు బ్రూ సెల్ల టీకాలు వేయించుకోవాలి

### పశువైద్యాధికారి మహతి

**చిట్యాల,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని పశువైద్యాధికారి డాక్టర్ మహతి మాట్లాడుతూ ఆవులకు గేదెలకు బ్రూస్ సెల్ల టీకాలు తీసుకోవాలన్నారు మండలంలోని పాడి పశువుల రైతులకు తెలియ జేయునది ఏమనగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నెలరో జులపా టు ఆవులకు దూడలకు 4 నుండి 8 నెలల వయస్సు ఉన్న పశువులకు బ్రూ సెల్ల టీకాలు వేయించుకోవడం వల్ల పశువుల కు జీవితకాలం వ్యాధి నిరోధక శక్తి ఇ వస్తుందన్నారు బ్రూస్ ఎలా వ్యాధి పశువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధి కనుక పశువులకు తప్పనిసరిగా ఈ యొక్క టీకా వేయించాలని అన్నారు గ్రామాలలో సర్పంచుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ మహతి అన్నారు

# మంత్రి మల్లారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



**భూపాలపల్లి,నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ పాణి ఆధ్వర్యంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అనంతరం బండ శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలో అరాచక శక్తులు కలిసి కట్టుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న రేవంత్ రెడ్డి గారి మీద విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు . తెలంగాణలో భూబకాసురుడి గా మంత్రి మల్లారెడ్డి పేరు సంపాదించుకున్నారు. రేవంత్ రెడ్డి గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని యువజన కాంగ్రెస్ తరపున ఆయన హితవు పలికారు. ఒక మంత్రి స్థాయి లో ఉండి చిల్లర మాటలు మాట్లాడడం సరికాదన్నారు. మల్లారెడ్డి గతం మరచి మాట్లాడుతున్నారని మల్కాజ్గిరి లో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి నీ ఓడించింది రేవంత్ రెడ్డి గారే అని ఆయన గుర్తు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు భవిష్యత్తులో ప్రజలు ఆయనకు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఆయన సత్తా నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ప్రజల పక్షాన పోరాటం చేసే రేవంత్ రెడ్డిని కెసిఆర్ మోచేతి నీళ్లు తాగే మల్ల రెడ్డి ఎంతో తేడా ఉంది అని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఇ విమర్శలు ఎవరు చేసినా నా వారికి యూత్ కాంగ్రెస్ తరపున తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మల్లారెడ్డి జైలుకి వెళ్లడం ఖాయమని అయనా అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డి రాజుల రాజు, బొయిని మధుకర్, దుస్స నవీన్, పండుగ రమణ, పులి రాకేష్ రెడ్డి, కౌడగాని అనిల్, పంజాల వెంకటేష్, నీరటి మహేందర్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు...

# కరోనాతో పోరాడి మృతి చెందిన యువకుడు



**నల్లబెల్లి,నేటిధాత్రి:** కరోనాతో పోరాడుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి తే మండల కేంద్రానికి చెందిన వైనాల బాస్కర్ (36) అనారోగ్యంతో బాధపడుతుంటే చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఒక ప్రయివేటు హాస్పిటల్ కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా కోవిడ్ పాజిటివ్ అని తేలడంతో .చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు రెక్కడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంభం కావటం అందులో ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో చిన్న వయసు పిల్లలు మా నాన్న తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని తెలుసుకునే దీన స్థితిలో ఉన్న పిల్లలను చూసి కన్నతల్లి పెట్టిన రోదన పలువురిని కంటతడి పెట్టించింది మృతుడు భాస్కర్ మండలంలో ప్రతి ఒక్కరికి సుపరిచితులు కావడంతో భాస్కర్ అకాల మరణంతో మండల కేంద్రం లో విషాద ఛాయలు నెలకొన్నాయి మృతునికి భార్య,కూతురు,కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అభాగ్యులకు ఆర్థిక భరోసా

### 63 మంది బాధితులకు రూ.20 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ : నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ,నేటిధాత్రి:ఆపదలో ఉన్న అభా గ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమో తు భాస్కర్ రావు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాం ధవుడయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎం ఆర్ఎఫ్) ద్వారా మిర్యాల గూడ నియోజ కవర్గానికి చెందిన 63 మంది బాధితులకు మంజూరైన రూ.20,01, 000 విలువైన చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భాస్కర్ రావు గురువారం అందజేశారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నుంచి చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని భాస్కర్ రావు తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హన్మంత్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, ఎంపీపీ రమావత్ నందిని రవితేజ, కుర్ర సేవ్యా నాయక్, చిర్ర మల్లయ్య, వెంకన్న, మోసిన్ అలీ, మట్టపల్లి సైదయ్య, పులి జగదీశ్, త పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా రాజ్ నంద



**కాజీపేట, నేటిధాత్రి:** బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా కాజీపేట విష్ణుపురి ప్రాంతానికి చెందిన వెలకంటి రాజ్ నంద ను నియమిస్తూ గురువారం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీల అభివృద్ధికి రాజ్ నంద చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాజీపేటలో రాజ్ నంద విలేకరులతో మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటాలను చేస్తానని అన్నారు. జిల్లాలో బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి బీసీల హక్కుల సాధనకు కృషిచేస్తానని తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలను తెలియచేశారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999